

# మనం

## ఖమ్మం

### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం । 12 । ఫిబ్రవరి । 2023 । పేజీలు : 12


# పోడు భూములకు పట్టాలిచ్చే వరకూ అండగా ఉంటాం...

## పోలంపల్లి క్రాస్ రోడ్ నుండి రేవంత్ రెడ్డి యాత్ర
## ఇల్లందులో హాత్ సే హాత్ జోడోయాత్ర





**ఇల్లందు ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** ఇల్లందు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్ర లో భాగంగా ఆరవ రోజు శనివారం ఇల్లందు పోలంపల్లి క్రాస్ రోడ్డు నుండి డీఎస్పీ ఆఫీస్ మీదుగా గోవింద్ సెంటర్ బస్టాండ్ పాత బస్టాండ్ ల మీదుగా జగదాంబ సెంటర్ వరకు సాగింది. ఈ పాదయాత్రలో ములుగు ఎమ్మెల్యే సీతక్క మాజీ ఎంపీ బలరాం నాయక్ మల్లు రవి కాంగ్రెస్ పార్టీ అభిమానులు నియోజకవర్గస్థాయి కార్యకర్తలు వివిధ స్థాయి పార్టీ నాయకులు వేల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొనడం విశేషం. జగదంబ సెంటర్ లో ఏర్పాటుచేసిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సభకు వెళితే పోడు భూములకు పట్టాలు రావని బెదిరిస్తున్నారు. బిడ్డా పోడు భూములకు పట్టాలు ఎలా రావో చూస్తాం. అర్హులైన వారికి పోడు భూములకు పట్టాలిచ్చే వరకు కాంగ్రెస్ మీకు అండగా ఉంటుంది అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రాంతం సింగరేణికి పుట్టినిల్లు. సింగరేణి కార్మికుల సమస్యలకు కేసీఆరే కారణం. పాదయాత్రలో కలిసిన గిరిజన టీచర్లు ప్రమోషన్లు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోడు భూములపై సీతక్క మాట్లాడితే అసెంబ్లీలో కేసీఆర్ రంకెలేశారు. ఎక్కడికెళ్లినా ఆదివాసీ, గిరిజనులు పోడు భూముల సమస్యల గురించి ప్రస్తావిస్తున్నారు. 2024, జనవరి 1 న కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. అర్హులైన అందరికీ పోడు భూములకు పట్టాలు ఇస్తామని భరోసా ఇస్తున్నాం. దీంతో ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం కలుగుతుందని కేసీఆర్ కు గుబులు పుట్టింది. గిరిజనులు, ఆదివాసులు కాంగ్రెస్ కు అండగా ఉంటున్నారని.... పోడు భూములకు పట్టాలిస్తామని ప్రకటించిండు. ఇవాళ కేసీఆర్ ప్రకటనను ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. గత తొమ్మిదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోగా హరితహారం పేరుతో వేల ఎకరాలను గుంజుకుంది. పోడు భూముల గురించి ప్రశ్నిస్తే మంచిర్యాల, నిర్మల్ ప్రాంతంలో మహిళలపై దాడి చేయించి చంటిపిల్లలతో సహా కేసులు పెడితే సీతక్క వారికి అండగా నిలిచింది. తాడ్వాయి అడవుల్లో అడబిడ్డలను చెట్లకు కట్టేసి కొడితే మేం వెళ్లి అండగా నిలిచాం. 2014 నుంచి తొమ్మిదేళ్లుగా పోడు భూములకు ఎందుకు పట్టాలివ్వలేదు? అసెంబ్లీని అడ్డుపెట్టుకుని కేసీఆర్ ప్రజల్ని మోసం చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ సభకు వెళితే పోడు భూములకు పట్టాలు రావని బెదిరిస్తున్నారు. బిడ్డా పోడు భూములకు పట్టాలు ఎలా రావో చూస్తాం పట్టాలు ఇవ్వకుంటే అడవుల్లోకి ఓట్లు అడగడానికి వస్తే.. మీపై తిరగబడటం 2లో...

### మానవులంతా కక్షలు కార్పణ్యాలు మాని

# క్షమా గుణం అలవర్చుకోవాలి

- సమాజ సుఖ, శాంతులకు రాజీ మార్గమే ఉత్తమం
- కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడటమే లోక్అదాలత్ ధ్యేయం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు



**ఖమ్మం, ఫిబ్రవరి 11 (మనం బ్యూరో)** : మానవులంతా కక్షలు కార్పణ్యాలు మాని క్షమా గుణం అలవర్చుకోవాలని, క్షమించడం అనేది అత్యుత్తమ లక్షణమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా టి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం న్యాయసేవా సదన్లో జాతీయ లోక్ అదాలత్ ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను పెద్ద మనసుతో క్షమించి రాజీ మార్గంలో ప్రయాణించాలని సూచించారు. సమాజ సుఖ, శాంతులకు రాజీ మర్గమే ఉత్తమమన్నారు. కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడటమే లోక్ అదాలత్ ధ్యేయమని అన్నారు. కలహాలు లేని సమాజమే అభివృద్ధి చెందుతుందన్నారు. సత్వర న్యాయం అందుబాటులో వున్న సమాజం వున్న దేశం ప్రగతి సాధిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చొరవతో 2019 మేనెలలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో టాటా ప్రాజెక్టు లిమిటెడ్ కంపెనీలో డిప్యూటీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గంగుల త్రినాధ్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన తల్లిదండ్రులు, భార్య ఖమ్మం కోర్టులో భీమా కంపెనీపై కోటి రూపాయలకు కేసు దాఖలు చేశారు. ఇట్టి కేసును జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదించారు. ఇరు పక్షాల వారిని పిలిపించి భీమా కంపెనీ వారితో రాజీకి మార్గం కల్పించి కక్షిదారులకు కోటిరూపాయల పరిహారం రాజీ మార్గం ద్వారా అవార్డు జారీ చేశారు. రోడ్లు ప్రమాదం కేసులో ఇంత పెద్ద మొత్తంలో పరిహారం లోక్ అదాలతో లబించడం తెలంగాణాలోనే ఇది ప్రథమం అని భీమా కంపెని న్యాయవాది 2లో...

# ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీ

## ఇద్దరు వ్యక్తులు దుర్మరణం





**కరకగూడెం ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** కరకగూడెం మండల కేంద్రంలోనీ సీతారాంపురం దగ్గర ద్విచక్ర వాహనం ట్రాక్టర్ ఢీ కొని ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. కరకగూడెం మండల విద్యుత్ సబ్ స్టేషన్లో ఆపరేటర్ గా పనిచేస్తున్న బుగ్గ రవికుమార్(35), కరకగూడెం మండలనికి చెందిన బాదే సొంతోష్(22) బైక్ మీద ప్రయాణిస్తు అటుగా వస్తున్న జమయిల్ ట్రాక్టర్ ని ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.మృతి చెందిన బుగ్గ రవి కుమార్ కు భార్య రాజా లక్ష్మీ,కూతురు ఉన్నారు.ఇటీవలే చర్ల మండలం నుంచి బదిలీపై నుండి వచ్చి కరకగూడెం సబ్ స్టేషన్ లో ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్నాడు.సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకొని ప్రమాదం పై కేసు సమోదు చేసినట్టు తెలియజేశారు. ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాలపై పడి పురోధిస్తుండడంతో భారీగా చేరుకున్న ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు.

# కేటీపీఎస్ 7వ దశలో ప్రమాదం



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** పాల్వంచ కేటిపియస్ ఏడవ దశలో ప్రమాదం చోటు చేసుకుంది.కోల్ ప్లాంట్ లోని ఎలక్ట్రికల్ సిబ్బంది బ్రేకర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చేలరేగాయి. అక్కడ పని చేస్తున్న ఏఈ విజయ్ సహా మరో ఇద్దరు ఆర్టిజన్ లు వరద రాజులు, మల్లిఖార్జున్ లకు తీవ్ర గాయాలు కావడంతో హుటా హుటిన తోటి కార్మికులు కేటిపియస్ ఆసుపత్రికి తరలించారు. కాలిన గాయాలు తీవ్రత ఎక్కువగా ఉండటంతో డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కేటీపీఎస్ యాజమాన్యం హైదరాబాద్ తరలించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను అధికారులు విచారిస్తున్నారు.



# పాత్రికేయుల శిక్షణ, సంక్షేమం కోసం మీడియా అకాడమీ కృషి

- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ
- రాష్ట్రంలో 490 పైగా పాత్రికేయుల కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా లక్ష రూపాయలు ఆర్ధిక సాయం
- 33 కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలు

వివరాలు 8లో..

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును జయప్రదం చేయండి



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక మండల నాయకులు షేక్ షకీల్ పాషా పిలుపునిచ్చారు. మార్చి 12 వ తేదీన హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 6 గంటల వరకు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు జరుగుతుందని. తెలిపారు . కావున తొలిదశ , మలిదశ ఉద్యమకారులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని వెంటనే ఏర్పాటు చేసి 10 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి , ప్రభుత్వ సంక్షేమ పథకాలలో 20% తెలంగాణ ఉద్యమకారులకు కేటాయి ంచాలి , నామినేటేడ్ పదవులలో ఉద్యమకారులకి ప్రాధాన్యత కల్పించాలి , ఉద్యమకారులకి పెన్షన్, ఉచిత బస్సు మరియు ట్రైను పాసులను అలాగే ఆరోగ్య కార్డులను 300 గజాల ఇంటి స్థలాన్ని వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని , తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి గౌరవించాలి , అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి , ప్రభుత్వ ఉద్యోగాలలో విద్యార్థి ఉద్యమకారులకి కోట కేటాయించాలి ఇలాంటి పలు అంశాలపై ఈ సదస్సు ఉంటుందని పేర్కొన్నారు . ఈ సదస్సును ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

# బేబిమూన్ స్కూల్‌ల్ స్పోర్ట్స్ మీట్

**ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 11(మనం న్యూస్ ) :** ఖమ్మంలోని బేబిమూన్ పాఠశాల వార్షిక స్పోర్ట్స్‌మీట్ శనివారం ప్రారంభమైంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ పోలీస్ కమిషనర్ ఏ.సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు. విద్యార్థులు స్వాగత గీతంతో స్వాగతించారు. ముఖ్య అతిథితో పాటు పాఠశాల కరెస్పాండెంట్ కేసా వీరన్న, సుగుణ, డైరెక్టర్ కేసా భాస్కర్, ఎన్.కమల్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శాంతికి చిహ్నంగా పావురాన్ని, బెలూన్లను ఎగురవేసి స్పోర్ట్స్‌మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్‌పి బోస్ మాట్లాడుతూ పిల్లల చదువుతో పాటు ఆటల పట్ల కూడా బేబీమూన్ విద్యాసంస్థ ప్రత్యేక శ్రద్ద చూపిస్తున్నందుకు మేనేజ్‌మెంట్‌ను అభినందించారు. కరెస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ గత 44 సంవత్సరాల తమ ప్రయాణంలో తమను ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యం ఆటల ద్వారా సాధ్యమవుతుందన్నారు. నేటి సమాజంలో మానవ సంబంధాలు, విలువలు క్షీణించి పోతున్నందుకు ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి సమాజంలో మా విద్యార్థులు మంచి పౌరులుగా వెలుగొందాలని చదువుతో పాటు ఆటలనూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్, కేసా సుగుణ, ఎన్.కమల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.












# పోడు భూములకు పట్టాలిచ్చే వరకూ...

(మొదటి పేజీ తరువాయి)

ఖాయం. తాడ్వాయి అడవుల్లో మాదిరిగా బీఆర్ఎస్ నాయకులను చెట్లకు కట్టేసి పట్టాలు ఇచ్చిన తర్వాతనే వదులుతాం. కేసీఆర్.. మా గిరిజనులు నీ వెయ్యి ఎకరాలలోని ఫామ్ హౌస్లో గుంట భూమి ఆడిగారా? నీ బ్యాంకులో ఉన్న కోట్లలో చిల్లిగవ్వ ఆడిగారా? అర్హులైనవారికి 11 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలిచే వరకు కాంగ్రెస్ మీకు అండగా ఉంటుందని అన్నారు. 2014లో కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ఎస్టీల రిజర్వేషన్లు పెంచుతు అన్నడు. బోయలు వాల్మీకీలను ఎస్టీల్లో కలుపుతా అన్నడు. తొమ్మిదేళ్ల పోయింది. తెలంగాణ మొట్టమొదటి శాసనమండలి వాల్మీకిబోయ గట్టు భీముడిని ఎమ్మెల్సీగా పంపిస్తా అన్నాడు. చూసిచూసి భీముడు దేవుడికి దగ్గరికి పోయాడు. వాల్మీకి బోయలు నిన్ను నమ్మే పరిస్థి లేదు. పిట్టను గురి పెట్టి కొట్టినట్లు బోయలు కేసీఆర్ ను గురి పెట్టి ఓడించడం ఖాయం. 1/70 యాక్ట్ అమలు చేస్తున్న ప్రాంతంలో జీవో నెంబర్ 3 ప్రకారం గిరిజన టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి. రాష్ట్రంలో మీ ప్రభుత్వమే ఉంది కదా బయ్యారం ఉక్కు కర్మాగారం ఎందుకు నిర్మించలేదు. కేసీఆర్ తో కాదు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అది బయ్యారం కలు సాకారం అవుతుంది. 2024, జనవరి 1న కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్లు లేని పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల సాయం అందిస్తాం. రూ. 5 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వమే చెల్లిస్తుంది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతును ఆదుకుంటాం. ప్రతీ పంటను ప్రభుత్వమే కొని దళారి వ్యవస్థను పాతర వేసే బాధ్యత కాంగ్రెస్ ది. ఖాళీగా ఉన్న 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీది. పేదలకు, కష్టాల్లో ఉన్న వారికి అభయం ఇచ్చే హస్తం కాంగ్రెస్. అభయ హస్తం మిమ్మల్ని కాపాడుతుంది. కాబట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణిని ప్రయివేటుపరం కానిచ్చే ప్రసక్తే లేదు .అంతకుముందు జవహర్ గనిని సందర్శించి కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. రెగ్యులర్ కార్మికులను తొలగించి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పెట్టి ప్రభుత్వం శ్రమ దోపిడీకి పాల్పడుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి గని కార్మికుల పాత్ర ఎంతో ఉంది. ఒకప్పుడు 80 వేలు ఉన్న ఉద్యోగులు 40వేలకు తగ్గిపోయారు. కమీషన్ల కక్కుర్తి కోసం ఓపెన్ కాస్ట్ గనులను ప్రయివేటుకు కట్టబెడుతున్నారని విమర్శించారు. సింగరేణిని ప్రయివేటు పరం చేయొద్దని పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీశాము. సింగరేణి గనులను ప్రయివేటుకు కట్టబెట్టి రూ. 25 వేల కోట్లు దోపీడికి పాల్పడాలని చూస్తే దాన్ని అడ్డుకున్నాం. సింగరేణిని ప్రయివేటుపరం కానిచ్చే ప్రసక్తే లేదు. సింగరేణిని కాపాడేందుకు కావాల్సిన అన్ని చర్యలు కాంగ్రెస్ తీసుకుంటుంది. ప్రయివేటైజేషన్ కు వ్యతిరేకం అంటూనే మైన్స్ ను ప్రయివేటుకు అప్పగిస్తున్నారు. ఇందుకు కేసీఆర్ పరోక్షంగా మోదీకి సహకరిస్తున్నారు. సింగరేణికి జెన్ కో 12 వేల కోట్ల బకాయి పడింది. అందుకే సింగరేణిలో కార్మికుల జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. సింగరేణి సంస్థల్లో అన్ని అక్రమాలకు కారణం సీఎండీ శ్రీధర్. రెండు మూడేళ్ల మాత్రమే ఆ స్థానంలో ఉండాల్సిన శ్రీధర్ ఏళ్ల గడుస్తున్నా సీఎండీగా కొనసాగుతున్నారు. ఓపెన్ కాస్ట్ మైన్ తో కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారు. 10 నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. సింగరేణిలో దోపిడీకి పాల్పడిన వ్యక్తులను కటకటాల్లోకి పంపిస్తాం. గతంలో ఇలాంటి పనులు చేసిన ఐఏఎస్ అధికారుల పరిస్థితి ఏమైందో సీఎండీ శ్రీధర్ గుర్తు తెచ్చుకోవాలి. అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణిలో అవకతవకలపై విచారణకు ఆదేశిస్తూ తొలి సంతకం చేస్తాం. అండర్ గ్రౌండ్ మైన్ లు ఓపెన్ చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి. కార్మికుల సమస్యలు కాంగ్రెస్ పరిష్కరిస్తుంది. ఈ దండకారణ్యంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాల అని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క మాజీ ఎంపీ బలరాం నాయక్ ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయి నాయకులందరూ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# క్షమా గుణం అలవర్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడతూ గత సంవత్సరం జాతీయ లోక్ అదాలత్లో మొత్తం 62,587 కేసులు పరిష్కారం అవగా ఇందులో 574 సివిల్ కేసులున్నాయన్నారు.బార్ అసోసియోషన్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు మాట్లాడుతూ బ్యాంకు మరియు ఇతర ఆర్థిక సంస్థలు కక్షిదారులు పట్ల ఉదారంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్. డేనీరూథ్, ఎన్.అమరావతి, కె.ఆశారాణి, పి.మౌనిక, ఎన్.శాంతిసోని, ఆర్. శాంతిలత, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ అధికారిణి రేణుక రాజ్ కుమార్, యూనియన్ బ్యాంకు డివిజనల్ మేనేజర్, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చొరవతో 2019 మేనెలలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో టాటా ప్రాజెక్టు లిమిటెడ్ కంపెనీలో డిప్యూటీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గంగుల త్రినాధ్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన తల్లిదండ్రులు, భార్య ఖమ్మం కోర్టులో భీమా కంపెనీపై కోటి రూపాయలకు కేసు దాఖలు చేశారు. ఇట్టి కేసును జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదించారు. ఇరు పక్షాల వారిని పిలిపించి భీమా కంపెనీ వారితో రాజీకి మార్గం కల్పించి కక్షిదారులకు కోటిరూపాయల పరిహారం రాజీ మార్గం ద్వారా అవార్డు జారీ చేశారు. రోడ్ల ప్రమాదం కేసులో ఇంత పెద్ద మొత్తంలో పరిహారం లోక్ అదాలతో లబించడం తెలంగాణాలోనే ఇది ప్రథమం అని భీమా కంపెని న్యాయవాది తెలిపారు.

# అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలు మళ్లీ ఓటుకు వస్తే బొగ్గు గనుల్లో బొంద పెట్టండి

## – ఇల్లందు సింగరేణి జెకె 5 ఓసి ఫిట్ మీటింగ్లో పాల్గొన్న పిసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి

**ఇల్లందు, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)** : ఇల్లందు జే కే 5 ఓసి ఫిట్ మీటింగ్లో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రత్యేక అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ కార్మికులారా మీ సమస్యలకు ఏ విధమైన పరిష్కారం చూపించాలో కాంగ్రెస్ పార్టీ సముచితమైన నిర్ణయం తీసుకోవడానికి శనివారం జెకె 5 ఓసి ఫిట్ మీటింగ్ కు ఇక్కడికి రావడం జరిగింది. నాకున్న సమాచారం ఒకప్పుడు ఈ ప్రాంతంలో దాదాపుగా ఎనిమిది వేల మంది సింగరేణి కార్మికులు ఉండేవాళ్ళు ఈ ప్రాంతం కార్మికులతోని పూర్తిస్థాయిలో ఇక్కడ జరిగే కానీ ఒకటి తర్వాత ఒకటి ఒకటి తర్వాత ఒకటి గనులను మోయడం వల్ల చివరికి రెండే సింగరేణి గనులు ఇక్కడ మిగిలినట్టున్నాయి. గతంలో వందల మంది కార్మికులు ఉన్నట్టున్నారు. ఇప్పుడే ఇక్కడుండే రెగ్యులర్ కార్మికులను తీసేసి ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను నియమించడం ద్వారా సింగరేణి యాజమాన్యం శ్రమదోపిడికి పాల్పడుతుందని ఆడపడుచులు స్వీపర్లు వాళ్ళు నా దృష్టికి తీసుకురావడం జరిగింది. మీకు అందరికీ తెలుసు నేను కొత్తగా చెప్పేదేమీ లేదు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సింగరేణి ఓపెన్ కాస్ట్ మైన్ లను అన్నిటిని కూడా మూపిస్తా అని చెప్పిన ప్రస్తుత సీఎం చంద్రశేఖర రావు. ఎన్నో ఉద్యమాలు చెప్పండి ఆనాడు సింగరేణి బొగ్గు గాని కార్మికులు సకలజనుల సమ్మెలో పాల్గొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్తంభింపజేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అన్ని సమస్యలకు పరిష్కారం అని చెప్పి మీరు నడుం బిగించిన తర్వాతనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైంది. అందులో సింగరేణి గని కార్మికుల పాత్రను ఎవరు కాదనలేరు. ఒకప్పుడు 70.000 మంది కార్మికులతో మొదలైన మీ ప్రస్థానం ఇయాల 40 వేల మంది కార్మికులకు తగ్గిపోయింది. దీనికి కారణం బొగ్గు తవ్వకాలు తగ్గినయని కాదు బొగ్గు తవ్వకాలు అండర్ గ్రౌండ్ మైనింగ్ పనిచేస్తూ ఓపెన్ కాస్టు మైండ్ లను ప్రైవేట్ వాళ్ళ కట్టబెడుతూ అందులో నుంచి వేలకోట్ల రూపాయలు ఈ రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతూ ఈ కనీజ సంపదను కొద్దిమంది పెట్టుబడిదారులు అధికారంలో ఉన్న పెద్దలు వాళ్ల కుటుంబ సభ్యులు ఈ సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా ఉండుకుంటూ దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఈ మధ్యన కార్మికులు సమాచారం ఇచ్చారు. ఇంకా కొన్ని గనులను అరబిందో ఫార్మా లాంటి కంపెనీలకు కట్టబెట్టడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తున్నారు. నేను అడుగుతున్నది రాష్ట్ర ముఖ్యమంత్రిని ఈ బొగ్గు బావల గురించి కేంద్ర ప్రభుత్వ మాకు ఇవ్వకుండా ప్రైవేటు వ్యక్తులకు ఇస్తుండ్రు సింగరేణి ప్రైవేట్ ఫరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మీద పార్లమెంట్లో మేము మా నాయకుడు ఉత్తంకుమార్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని నిలదీసి ఈ ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను సింగరేణికే కేటాయించండి మీరు ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడం కానీ ప్రైవేటు పరం చేయడం గాని ఒప్పుకోమని ప్రస్తావించడం జరిగింది. అని చెప్పి పార్లమెంట్ సాక్షిగా సమాధానం చెప్పింది. ఒక పక్కన కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న బొగ్గు గనులను సింగరేణికీ ఇవ్వాలని మేము కొట్లాడుతుంటే సింగరేణి ఆధీనంలో ఉన్న బొగ్గు గనులను చంద్రశేఖర రావు చాప కింద నీరుల సప్పుడు కాకుండా ప్రైవేట్ కంపెనీల కట్టబెట్టి ఈ ప్రాంతాన్ని బొందల గడ్డల తయారు చేసే ప్రయత్నం చేస్తుండు. సింగరేణి మైన్ ను సింగరేణి స్వయంగా తవ్వకుండా ప్రైవేటు వ్యక్తుల కట్టబెట్టడం ద్వారా 25 30 వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడ్డ చంద్రశేఖర రావు. ఈ ప్రాంతంలో కూడా ప్రైవేట్ వ్యక్తుల కట్టబెడుతున్న ఓపెన్ కాస్ట్ మైన్ లేవు ఉన్నట్లయితే మన జీవితాల మీద మరణ శాసనం రాసే అవకాశం ఉంది. కార్మికులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి మొత్తం నిర్మానుష్యంగా ఉన్న పరిస్థితి ఉన్నది ఎందుకయితుంది అంటే సింగరేణి బొగ్గు కొనుగోలు చేసిన జెన్కో సింగరేణి 12 వేల కోట్ల రూపాయల బకాయి పడ్డది. రాష్ట్ర ప్రభుత్వం మొండి బకాయితారుగా మారింది రాష్ట్ర ప్రభుత్వం మీ శ్రమను దోపిడీ చేస్తుంది సింగరేణి సర్వ స్వతంత్ర సమస్త ఈ సంస్థలో తీసే ప్రతి బొగ్గు ప్రతి కిలో దానికి గిట్టుబాటు ధర రావాలి. దానికి చెల్లించాలి కానీ విద్యుత్ శాఖ కొనుగోలు చేసిన 12 వేల కోట్ల రూపాయల బొగ్గుకు ఇప్పటివరకు చెల్లించడం లేదు. వీటి అన్నిటికీ కారణం ఒకే ఒక్కడు చిత్రగుప్తుడు శ్రీధర్ మీ సీఎండిగా ఐఏఎస్ అధికారి ఈ రాష్ట్రంలో డిప్యూటేషన్ మీద సింగరేణి సిఎండి కొచ్చిన రెండేన్లో మూడేళ్లు నాలుగేళ్ల పని చేసిండ్రు ఇప్పుడు 8వ సంవత్సరం కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చంద్రశేఖర రావు చెప్పినట్టుగా సంతకాలు పెడుతుండని చెప్పి సీఎండీ శ్రీధర్ కొనసాగిస్తుండ్రు. సింగరేణి సిఎండి క్రిమినల్ కేసులను ఎదుర్కొంటుండు క్రిమినల్ కేసుల లో ఉన్న అధికారులు ఎవరు కూడా సీఎం డిగా






కొనసాగడానికి వీల్లేదు. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శ్రీధర్ని ఇయ్యాల మీ సింగరేణి ఎందుకంటే ఏ ఆదేశం ఇస్తే పెట్టుబడిదారులను చూస్తే ఆదేశానికి కళ్ళు మూసుకొని సంతకాలు పెడుతున్నాడు. అందుకే నేను కోమటిరెడ్డి. వెంకటరెడ్డి. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కి ఏదైతే మైనింగ్ మినిస్టర్ కి ఫిర్యాదు చేసి దోపిడీకి పాల్పడిన దానికి కట్టబెట్టడానికి పోతే అడ్డుకోవడం ద్వారా ఆ టెండర్ను రద్దు చేయించి దాదాపుగా 30.000 కోట్ల రూపాయలు సింగరేణికి సంబంధించిన ఆస్తులను కాపాడడం జరిగింది. అయినా ప్రయత్నం మారలే ఇంకొక పేరు మీద ఆయన బంధువైన ప్రతిమ శ్రీనివాస్ కు కట్టబెట్టడానికి ఒడిస్సా లో అమ్మడానికి చంద్రశేఖర రావు పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తుండు. గనులు ఇవన్నీ కూడా ఓపెన్ కాస్ట్ మైన్ చేసిందంటే కార్మికులు ఉద్యోగాలు కోల్పోయినట్టే పర్యావరణం పూర్తిగా దెబ్బతిన్నట్టే ఈ ప్రాంతంలో ఎంతోమంది కిడ్నీల బాధతోనే పొల్యూషన్ బాధితులు చనిపోతున్నారు. సింగరేణి మైండ్ లో నిధులు నిర్వహిస్తున్న మహిళా మణులు తెలిపిన వివరాలు మాకు కనీసం 26 రోజులు మాస్టర్ వస్తే పదివేలు వస్తే మా కుటుంబం బతుకుతుంది మాకట్ల రావడం లేదు ఒక్కరోజు తగ్గిన 470 రూపాయలు తగ్గుతుంది. మేము బ్రతకడం కష్టం ప్రభుత్వం చేసిన చట్టాలు కార్మిక చట్టాలను ఉల్లంఘించి ఇచ్చిన జీవోలను కూడా సింగరేణి సంస్థ యాజమాన్యం అమలు చేయడం లేదని కార్మికులు చెప్పడం జరిగింది. అని వారు పేర్కొన్నారు. బ్యాంకులలో వందల కోట్ల రూపాయలు అప్పులు తీసుకొస్తున్నారు శ్రీధర్ నేను సింగరేణి శ్రీధర్ కి చెప్పదలుచుకున్న 10 నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. ఈ ఎనిమిది సంవత్సరాలల మీరు చంద్రశేఖర రావు కి మీరు మీ కుటుంబ సభ్యులు మీ తమ్ముని అడ్డంపెట్టి చేస్తున్న దాన్ని అన్నిటిని కూడా పూర్తిస్థాయిలో విచారణ చేసి ఈ దోపిడీకి కారణమైన వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నది మీరు అనుకుంటుండొచ్చు చంద్రశేఖర రావు ఉన్నాడు ఏ తప్పు చేసినా మమ్మల్ని ఎవరు ఏం చేయలేరని ఇప్పుడు కూడా నేను చెప్తున్నా కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వం విచారణ ఆదేశించే మొదటి సంతకం నువ్వు చేసిన అక్రమాల మీద దీనికి దోపిడీకి పాల్పడ్డ ప్రైవేటు వ్యక్తుల మీద ప్రభుత్వంలో ఉన్న పెద్దలు చంద్రశేఖర రావు వాళ్ల కుటుంబ సభ్యుల మీద తప్పకుండా విచారణ జరిపిస్తామని అందరిని కృష్ణ జన్మస్థానానికి పంపిస్తామని హెచ్చరించారు. ఈ ప్రాంతంలో ఉన్న కార్మికుల కోసం ఈ ప్రాంతంలోనే అండర్ గ్రౌండ్ మైనింగ్ జరగాలి. ఇక్కడి కార్మికులకు ఇక్కడనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. పర్యావరణ క్లియరెన్స్ వచ్చిన మైనింగ్ కూడా మీరు పనులు చేయకుండా పెట్టడం ద్వారా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చెప్పి ప్రయత్నం చేస్తారు. దాని మీద పూర్తిస్థాయిలో మేము స్టడీ చేసి తప్పకుండా జరుగుతున్న అక్రమాల మీద చర్యలు తీసుకుంటుంది కాంగ్రెస్ పార్టీ. ఏది ఏమైనా మిత్రులారా ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కార్మికుల పండగ

నిలబడ్డాయి కార్మికుల కష్టాలు అర్థం చేసుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్మిక హక్కులను కాపాడేది కూడా కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతంలో ఇంత ముందు మిత్రుడు చెప్పినట్టు ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేలు అందరిని మీరు కష్టపడి గెలిపిస్తే ఆ సన్నాసులు అమ్ముడుపోయినారు. ఈసారి అమ్ముడు పోయినవాళ్లు ఎన్నికల్లో ఓట్ల కోసం వస్తే రాళ్ల తీసుకొని కొట్టండి. మళ్లీ అసెంబ్లీ గేట్లెక్క కూడదు అందుకే నిన్న చెప్పిన కామేపల్లి లో నేను కాంగ్రెస్ పార్టీ తరపున గెలిపించిన వాళ్ళని ఖమ్మం జిల్లాలో 9 మందిని గెలిపిస్తే ఏడు మంది పార్టీ ఫిరాయించిన్రు రాష్ట్రంలో మొత్తం 2018 లో గెలిచిన 12 మంది పార్టీ ఫిరాయించును ఏ ఒక్కడు కూడా జీవితంలో అసెంబ్లీ మెట్లు ఎక్కకుండా ఆదుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజల మీద తెలంగాణ సమాజం మీద ఉంది ఎందుకంటే ప్రజలు నమ్మకంతోటి విశ్వాసంతోటి గెలిపిస్తే ప్రజా సమస్యల మీద కొట్లాడాల్సిన వాళ్లు కాంట్రాక్టుల కోసం కమిషన్ల కోసం చైర్మన్ ల కోసం మంత్రి పదవుల కోసం అమ్ముడుపోతుండు అమ్ముడు పోయే వాళ్లను మళ్ళీ గద్దెనెక్కకుండా అడ్డుకున్నప్పుడే ఇంకొకసారి అమ్ముడు పోవాలంటే వాళ్లకు ఒక భయం ఉంటుంది అందుకే కార్మిక సోదరులారా అమ్ముడు పోయిన ఎమ్మెల్యేలు మళ్ల వస్తే వాళ్లని బొగ్గు గనులలో బొంద పెట్టండి వాళ్ళని ఒడ కొట్టడంది అలాంటి వాళ్ళని మల్లె గెలవనిస్తే సమాజం కూడా అమ్ముడుపోయిందని తప్పుడు సమాచారాన్ని ప్రజలకు పంపించే ఒక తప్పుడు విధానం వస్తుంది. కాబట్టి మీ అందరికీ ముఖ్యంగా సింగరేణి కార్మికులు ఆనాడు మీ శ్రమ వల్ల సకల జనుల సమ్మెలో మీరు త్యాగాలు చేయవల్ల మీ కుటుంబాలు పండుగ పూట కూడా ఉపాసం ప నుకొని ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ముందు బాగాన నిలబడి కొట్లాడింది కాబట్టి ఇయ్యాల తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది కానీ మీ శ్రమతో మీ ఉద్యమాలతో వచ్చిన తెలంగాణలో తీరని మీకే జరుగుతుంది అందుకే ఈ సమస్యల్ని పరిష్కరించడానికి కొట్లాడిన అన్న వాడికి రెండోసారి ఇచ్చారు కానీ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి ఆ ఒక్క అవకాశం ఉంది ఎన్నో ప్రయాసలు కోర్చి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ మన సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్ర ఇచ్చిండ్రు మీ అందరి సహకారం ఉండాలి తప్పకుండా మీరు ఏవైతే సమస్యలు మా దృష్టికి తీసుకువచ్చిందో ఆ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుంది మీ సమస్యలు అన్నిటిని కూడా దృష్టిలో పెట్టుకొని మీరు ఇచ్చిన ప్రతిపాదనలో సాహిత్యమైనవి కార్మికులకు సహాయం అందించే విధానాలను తప్పకుండా ఎన్నికల మేనిఫెస్టోలో పెడతాం ఇంకేమైనా వివరాలు మీరు ఇవ్వదల్చుకున్న ఒక మా ఇంటెక్ వాళ్ళే కాదు మిగతా సంఘాలకు సంబంధించిన నాయకులకు కూడా నేను విజ్ఞప్తి చేస్తున్న సమస్త ఉద్దేశాన్ని కాపాడడానికి మీ విలువైన సలహాలు సూచనలు కాంగ్రెస్ పార్టీ తప్పకుండా స్వీకరిస్తుంది మీరు ఏదైనా సలహాలు సూచనలు మాకు ఇస్తే ఆ సూచనలు తప్పకుండా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కార్మికులకు భరోసా ఇచ్చి కార్మికులను ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తాం పూర్తిస్థాయిలో మాకు సహకరించండి పేదోళ్లకు మేలు జరుగుతుంది. పేదలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించండి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా నిలబడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐఎన్టీయూసీ సెక్రెటరీ ఇల్లందు ఐ ఎన్ టి సి ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్ ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు ఇల్లందు ఏ బ్లాక్ అద్యక్షులు ఎంఏ జలీల్ బి బ్లాక్ అద్యక్షులు సామ్రాట్ ట్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు సైదయ్య బీసీ నాయకులు అవుదుర్తి శంకర్ ఎస్సీ సెల్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి వాసుదేవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి కమలాబాద్ గాలిపల్లి స్వరూప వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయిలలోని పార్టీ శ్రేణులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

# ఖమ్మం నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన





**ఖమ్మం, ఫిబ్రవరి 11 (మనం బ్యూరో)** : ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం మండలంలోని చెర్వుకొమ్ము తండా, వేపకుంట్ల, చింతగుర్తి గ్రామాలను సందర్శిచారు. చెర్వుకొమ్ముతండాలో గుగులోత్ భీముడి కుటుంబాన్ని పరామర్శించారు. వేపకుంట్లలో నేలాల ప్రసాద్ కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుక్కల సంగయ్య దంపతులు ఇటీవల వివాహం చేసుకోగా ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. కంటిపుడి వరదానం, పగిళ్ళ సుభద్ర కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చింతగుర్తిలో ఉర్ధ్వామాతా నూతన దేవాలయ ప్రతిష్ఠమహోత్సంలో పాల్గొన్నారు. అదేవిధంగా పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయాలను అందజేశారు. ఖమ్మం నగరంలోని గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో జరిగిన పలు వివాహాది శుభకార్యక్రమాల్లో పాల్గొని కొత్తజంటలను ఆశీర్వదించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, వడ్డెబోయిన శ్రీనివాసరావు, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, బోడా శ్రావణ్ కుమార్, ధరావత్ రామ్మూర్తి నాయక్, గుర్రం సత్యనారాయణ, తాళ్ళూరి రాము, అరివికట్ల సుధీర్, ఎస్.కె. ఆరీఫ్, మూడు చిన్నా నాయక్, తమ్మిన్ని నాగేశ్వరరావు, తోట ప్రసాద్, కొంగర జ్యోతిర్మయి, బాలాజీ, సత్యనారాయణ, నాగేశ్వరరావు, ధరావత్ సుధాకర్, కొత్త కొమరయ్య, కేలోతు దేవ్సింగ్, జగ్గయ్య, పరికపల్లి శ్రీను, భూక్యా నర్సింహారావు, గుగులోత్ తులిష్యానాయక్, గుగులోత్ లక్ష్మణ్, ఆంబోతు వీరూ తదితరులు ఉన్నారు.

# డిజిటల్ సర్వీసులతో తపాల శాఖ



**కల్లూరు, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)**: ఖాతాదారుల సౌకర్యార్థం బ్యాంకులు అవలంబిస్తున్న డిజిటల్ సర్వీసులను తపాలాశాఖ కూడా అందిస్తుందని ఆ శాఖ ఉన్నతాధికారులు తెలియజేశారు. శనివారం సత్తుపల్లి డివిజన్ పరిధిలోని కల్లూరు బ్రాంచ్ పరిధిలోని లింగాల పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న తపాలాశాఖ అధికారులు వాచ్యనాయక్ తండా పంచాయతీ నందు ఆజాది కా అమృత్ మహోత్సవం ఉత్సవాలలో భాగంగా పోస్టల్ పేమెంట్ బ్యాంకింగ్ అందిస్తున్న సర్వీసులపై, పోస్టల్ ఖాతాలను పెంచేందుకు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తపాలా శాఖ ఉన్నతాధికారులు మాట్లాడుతూ పోస్టల్ బ్యాంకింగ్ లో కొత్త ఖాతాలు, రికరింగ్ డిపాజిట్ లు, గ్రామీణ తపాల జీవిత బీమా, సుకన్య సమృద్ధి యోజన, ఆధార్ అనుసంధానం, టాటా ఇన్సూరెన్స్ వంటి అనేక సర్వీ సులతో బ్యాంకింగ్ రంగంలో అందిస్తున్న డిజిటల్ సర్వీస్ లను అందిస్తుందని, 200 రూ.లకే డిజిటల్ ఖాతా ఐ పి పి బి మొబైల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఫోన్ పే ,గూగుల్ పే సర్వీసులను వాడుకోవచ్చని తెలిపారు. అతి తక్కువ ప్రీమియం 399 రూ. లతో టాటా ఇన్సూరెన్స్ 10 లక్షల వరకు జీవిత బీమాని పొందే అవకాశం ఉందని, గ్రామీణ తపాలా జీవిత బీమా ద్వారా వయసును బట్టి ప్రీమియం చెల్లించి 18 –50 సంవత్సరాల వయసు కలిగిన వారు పదివేల నుండి పదిలక్షల వరకు సాధారణ మరణానికి కూడా జీవిత భీమ పొందే అత్యున్నతమైన పథకం పోస్టల్ శాఖలో ఉందని తెలిపారు. ప్రజలు గ్రహించి పోస్టల్ సేవలను వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలశాఖ ఉన్నత అధికారులు, బీపీఎం, ఎబిపిఎం పాల్గొన్నారు.

# భద్రాచలం పంచాయతీని విభజించే బిల్లును రద్దు చేయాలి

## – సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ



**భద్రాచలం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)** : భద్రాచలం గ్రామపంచాయతీని మూడు గ్రామపంచాయతీలుగా విభజన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ లో బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలో ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో ప్రారంభించారు.. మొదటి సంతకాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ సంతకం పెట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణం ఇప్పటికే అన్ని రకాలుగా మోసపోయిందని పట్టణాన్ని మూడు ముక్కలు చేస్తూ ప్రభుత్వం బిల్లు ప్రవేశ పెట్టడం ద్వారా భద్రాచలం పట్టణంలో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. పట్టణంలోని ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా మూడు ముక్కలు చేయడం దారుణం అని అన్నారు .పరిపాలన సౌలభ్యం కోసమే పంచాయతీల విభజన అనే ప్రస్తావాన్ని అధికారులు గాని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని భద్రాచలం పట్టణం ఎటు చూసినా రెండు కిలోమీటర్ల పరిధిలో ఉందని పరిపాలన సౌలభ్యం అనే విషయం ఆశ్చర్యంగా ఉందని అన్నారు .ప్రసిద్ధిగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని ప్రభుత్వాలు కంకణం కట్టుకొని ముక్కలు చెక్కలు చేస్తున్నాయని విమర్శించారు. భద్రాచలం పట్టణాన్ని మూడు గ్రామపంచాయతీలు చేయడం ద్వారా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని తక్షణమే బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరణ చేయాలని డిమాండ్ చేశారు భద్రాద్రి అభివృద్ధి చెందాలంటే భద్రాచలానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామపంచాయతీ తెలంగాణకు ఇవ్వాల్సిన ఆవశ్యకత మరిచిపోయి ప్రభుత్వాలు కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను గందరగోళపరచడం సరైన పద్ధతి కాదని సిపిఐ ఆధ్వర్యంలో పంచాయతీల విభజన బిల్లు ఉపసంహరించు కునేంతవరకు పోరాటం తప్పదని అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి భద్రాచలం పట్టణ అస్తిత్వాన్ని సిపిఐ కాపాడుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బల్ల సాయికుమార్ .మారెడ్డి శివాజీ .లంకపల్లి విశ్వనాథ్. గణేష్. కొలిపాక శివ .అందుర్తి వెంకట్. బైరు వరలక్ష్మి. హరీష్ .ఫ్రాన్సిస్ .గోసుల శ్రీనివాస్ .కలగర ప్రదీప్ .పవన్ .తదితరులు పాల్గొన్నారు

# పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కేసీఆర్‌కు ధన్యవాదాలు

## – మాజీ జడ్పీటీసి బానోత్ కొండ





**బోనకల్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)** : బోనకల్ పోడు భూముల వ్యవహారానికి సంబంధించి శాశ్వత పరిష్కారం దిశగా, గిరిజనులకు మేలు కలిగే విధంగా.. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అసెంబ్లీలో ప్రకటన చేయడం పట్ల బోనకల్ మండల మాజీ జడ్పీటిసి బానోతు కొండ శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరి పుత్రులు ఎన్నో సంవత్సరాలుగా పోడు భూముల సమస్యను ఎదుర్కొంటున్నారని, గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా ఏజెన్సీ ప్రాంత గిరిజనుల సమస్యను ఏ ప్రభుత్వం పరిష్కారం చూపలేదని, కానీ తెలంగాణ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనలు సాగు చేసుకుంటున్న పోడు భూములపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని సర్వే నిర్వహించి అర్హత కలిగిన వారందరికీ పట్టాలిస్తానని చెప్పడం నిజంగా హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఇకపై గిరి పుత్రులు అడవుల్లోకి వెళ్లి చెట్లు కొట్టే పని లేకుండా వారికి కేటాయించిన భూమిలో వివిధ రకాల పంటలు పండించుకొని వారి జీవన విధానాన్ని సంతోషంగా కొనసాగించుకోవచ్చని బానోతు కొండ పేర్కొన్నారు.ముందు నుండి గిరిజనుల పట్ల కెసిఆర్ ప్రభుత్వం అండగా ఉండి ఎన్నో సమస్యలు పరిష్కరించుకుంటూ వస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి , గిరిజన తండాలను గిరిజనులే పాలించుకునే విధంగా జీవో తీసుకొచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని, గిరిజనుల అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు బానోతు కొండ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# భద్రాద్రి ప్రజల అభిప్రాయం లేకుండా ఏకపక్ష ధోరణితో బిల్లు పెట్టిన ప్రభుత్వం

## – సీపీఐ ఆరోపణ



**భద్రాచలం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)** : రాష్ట్ర శాసన సభ లో భద్రాచలం 3 గ్రామ పంచాయతీ లుగా విభజిస్తూ శాసన సభలో ప్రభుత్వం బిల్లు ప్రవేశ పెట్టడం..అన్యాయం అని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి సునీల్ విమర్శించారు.భద్రాచలం పంచాయతీ ని ఒకటే గ్రామ పంచాయతీ గా కొనసాగించాలి,శాసన సభలో బిల్లు పెట్టి భద్రాచలం ని ముక్కలు చేసి విధానాలకు ప్రభుత్వం స్వస్తి చెప్పి భద్రాద్రి కి న్యాయం చేయాలి...ఈ ప్రాంత ప్రజల మనోభావాలు. ఆవేదన అర్థం చేసుకోవాలి. అని అన్నారు .ఆనాడు రాష్ట్ర విభజన లో అర్ధరాత్రి 7 మండలాలు ఆంధ్రప్రదేశ్ లో వెళ్ళినప్పుడు ఇదే ప్రభుత్వం మా ప్రాంత ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏ విధంగా 7 మండలాలు ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేస్తారు అని పార్లమెంట్ లో లేవనెత్తిన తెరాస ఎంపీ లు మరి ఇప్పుడు ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎలా మూడు పంచాయతీ లు చేస్తారు...చాలా సమస్యలు భవిష్యత్ లో ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నాయి. అని కావున బిల్లు ను రద్దు చేయాలని సిపిఐ భద్రాద్రి ప్రజల పక్షాన కోరుతుంది..

# రస్తోగి నగర్‌లో..బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్

**ఖమ్మం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)**: బిజెపి ఖమ్మం అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 6వ డివిజన్ రాస్తోగి నగర్ ఎన్‌టీఆర్ సర్కిల్ వద్ద స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం అసెంబ్లీ పాలక్ గా నియమితులైన బీజేపీ రాష్ట్రనాయకులు గార్లపాటి జితేంద్ర కుమార్ విచ్చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక కేసీఆర్ నియంత పాలనని తరిమికొట్టి కుటుంభ పాలనలో బంధీ అయిన తెలంగాణ ప్రజలను విముక్తి చేయడానికి బీజేపీ ప్రజాగోస బీజేపీ భరోసా కార్యమాన్ని రాష్ట్రం మొత్తం అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు.... ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, అల్లిక అంజయ్య, సురేష్,వేజెండ్ల ప్రసాద్, సుగుణ, అరుణ, సుధాకర్, శేఖర్, కోటేశ్వరరావు, రమేష్, శేఖర్, శ్రీకృష్ణ, పాపారావు, అంజయ్య పాల్గొన్నారు....



### ఎంపీ నామ చొరవతో ఎస్టీ పంచాయతీ భవనాల

# నిర్మాణానికి నిధులు మంజూరు

**– 199 ఎస్టీ పంచాయతీలకు సొంత భవనాలు**

**– ఒక్కో భవనానికి రూ.20 లక్షలు ఖర్చు**

**– కేసీఆర్‌కు, మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లికి నామ కృతజ్ఞతలు**



**ఖమ్మం, ఫిబ్రవరి 11 (మనం బ్యూరో) :** బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ నాయకులు , ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు అవిరళ కృషి, చొరవ ఫలితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 1216 గిరిజన గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఎస్టీ.ఎస్.డి.ఎఫ్ (పంచాయతీరాజ్ శాఖ ) పథకం కింద రూ.243.20 కోట్లను మంజూరు చేస్తూ రాష్ట ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసిందని ఎంపీ నామ శనివారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పరిపాలన పరమైన అనుమతిని కూడా మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు వెలువరించిందని చెప్పారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో తాను చేసిన ప్రతిపాదనలకు ఈ నిధులు మంజూరైనట్లు నామ తెలిపారు.ఈ సందర్భంగా నామ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు, రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ కు , రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఒక్కో భవనానికి రూ.20 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి మొత్తం 199 ఎస్టీ గ్రామ పంచాతీయలకు నూతన భవనాల నిర్మానానికి నిధులు మంజూరైనట్లు నామ చెప్పారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఏన్కూరు మండలంలో హిమాంనగర్, మేడపల్లి, మూలపోచారం తదితర 5 ఎస్టీ గ్రామ పంచాతీయలకు ఒక్కోదానికి రూ. 20లక్షల చొప్పున మంజూరైనట్లు తెలిపారు. అదే విధంగా కామేపల్లి మండలంలో జగన్నాధతండా,లాలాయత్ తండా,తదితర నాలుగు పంచాయతీలకు నిధులు మంజూరు కాగా ఖమ్మం రూరల్ లో ఆరెకోడుతండా, కొణిజర్ల మండలంలో నాలుగు, కూసుమంచి ఆరు, నేలకొండపల్లి మండలం తిరుమలాపురం, పెనుబల్లి మండలం సూరయ్య బంజర తండ, రఘునాధపాలెం మండలం బదాయత్ తండ, బావోజీతండ తదితర 16 గ్రామ పంచాతీయలకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.. సింగరేణి మండలంలో 16 గ్రామ పంచాయతీలు, తిరుమలాయపాలెం మండలం ఏడు, ఎర్రుపాలెం మండలం ఖండ్రిక గ్రామానికి నిధులు వచ్చాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో నాలుగు పం చాయతీలకు, అన్నపురెడ్డిపల్లి లో ఒక పంచాయతీ, అశ్వాపురం మండలంలో 5, అశ్వారావుపేట 8, బూర్గంపాడు 3, చంద్రుగొండ రెండు, చుంచుపల్లి 8, దమ్మపేట 6. దుమ్ముగూడెం 3, గుండాల 2, జూలూరుపాడు 5, కరకగూడెం 7, లక్ష్మీదేవిపల్లి 10, మణుగూరు 6, ములకలపల్లి 7, పాల్వంచ 13, పినపాక 10, సుజాతనగర్ 5, టేకులపల్లి 22, ఇల్లెందు మండలంలో ఆరు ఎస్టీ గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎంపీ నామ వెల్లడించారు.

# ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**– ఒకటే పంచాయితీగా ఎన్నికలు నిర్వహించి పాలకమండలి ఏర్పాటు చేయాలి**

**– సిపిఎం ఆధ్వర్యంలో నిరసన**



**భద్రాచలం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా భద్రాచలం పట్టణాన్ని మూడు పంచాయతీలుగా విభజించడం వల్ల అనేక సమస్యలు, చిక్కులు వచ్చే అవకాశం ఉంటాయని , భద్రాచలం అన్ని ఒకే పంచాయతీగా ఉంచి ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం పట్టణాన్ని మూడు పంచాయతీలుగా విభజించి తీర్మానం చేయడాని ఆయన తప్పు పట్టారు. ఇప్పటికే సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన చేపట్టామని నిరసన కార్యక్రమాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, పట్టణ బంద్ సైతం నిర్వహించి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం సరైనది కాదు అన్నారు. ప్రజా ప్రతినిధుల పాలన లేకపోవడం వల్ల అధికారుల పెత్తనం ఎక్కువయ్యి అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, తక్షణమే భద్రాచలం పంచాయితీకి ఎన్నికలు నిర్వహించి పాలక మండలి ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు రేణుక పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు వై వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, బి కుసుమ, యు జ్యోతి, జి జ్యోతి, జి లక్ష్మణ్, ఎం నాగరాజు, సిహెచ్ మాధవ్, శాఖ కార్యదర్శి రామకృష్ణ, కాక రమణ, కనక శ్రీ ,నాగలక్ష్మి రమణ, టి. కుమారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో పనులు చేయించిన ఘటనపై దృష్టి సారించాలి : ఎస్ఎఫ్ఐ



**కరకగూడెం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** మండల పరిధిలోని బట్టుపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులలో విద్యార్థినిలతో వాటర్ పట్టించడం వివిధ పత్రికల్లో పచ్చురితమైన కథనాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు మాదాస్.అఖిల్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని మన ఊరు మన బడిలో భాగంగా జరుగుతున్న నిర్మాణాలపై దృష్టి సారించాలని నాశిరకమైన నిర్మాణాలు జరుగుతున్నట్లుగా కనబడుతున్నాయని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల పిల్లల చదువుకునే పాఠశాలలో పనులు చేపిస్తే ఉపాధ్యాయులు ఊరుకుంటారా అని ప్రశ్నించారు. విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులే ఈ విధమైన పనులు చేపిస్తే ఎలా అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చెన్నం రవి,పవన్ పాల్గొన్నారు.

## మధిర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన 'ప్రేమకు వేళాయెరా'చిత్ర బృందం



**మధిర, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** మన మధిరలో ఖాజీపురం గ్రామానికి చెందిన యువదర్శకుడు ఎ.ఆర్.సమీర్ రామయ్య మాస్టారు చిత్రం ద్వారా నటుడిగా పరిచయమైన ప్రవీణ్ చిన్నా హీరోగా నటిస్తూ తానే నిర్మాతగా నిర్మల క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న నూతన ప్రేమ కథా చిత్రం ప్రేమకు వేళాయెరా చిత్రం షూటింగ్ విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి తిరువూరు పులిపాటి నరసింహారావు స్వామి దర్శకత్వం వహించగా, వరప్రసాద్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందించగా, హీరోయిన్ సాహిత్య గాయత్రి, మనం దినపత్రిక పాత్రికేయులు అరుణ్, ఆర్కే ఫౌండేషన్ ఛైర్మన్ దోర్నాల రామకృష్ణ మరియు ఆయన సతీమణి జ్యోతి, పెనుగొలను సాయిబాబు, నెమలి శ్యామ్, ఖమ్మం విజయమ్మ, ఎ.ఆర్.సమీర్, మధిర స్టార్ ఫోటోస్టూడియో మేనేజర్ నాగుల్ మీరా, శ్రీలక్ష్మి శ్రీనివాస థియేటర్ మేనేజర్ బత్తుల శ్రీను, గోసవీడు అంజి, నెమలి దొరబాబు తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు .ఈ చిత్రానికి డైరక్టర్ ఎ.ఆర్.సమీర్ తన వంతు సపోర్ట్ ను అందించారు. ఈ సందర్భంగా తమ సినిమా షూటింగ్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి మధిర ప్రజలందరికి చిత్రయూనిట్ ధన్యవాదాలు తెలియజేసారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి అర్పించిన బీజేపీ నాయకులు



**మధిర, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** స్థానిక బీజేపీ కార్యాలయం నందు బీజేపీ సిద్ధాంత కర్త,ఏకత్మ మానవతా వాదాన్ని ప్రవచించి అతోధ్యాయ విధానాన్ని రూపొందించి, ప్రపంచంలో అతిపెద్ద పార్టీ గా అవతరించిన బీజేపీ కి ప్రతిష్ట పునాదులు వేసిన పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ బలిదాన్ దీవాస్ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలను బిజెపి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు,జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు,జిల్లా అధికారప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు, పాపట్ల రమేష్,₹ సీనియర్ నాయకులు, డివిఎన్ సోమేశ్వరావు,దళిత మోర్చా జిల్లా ప్రతినిధి కనపర్తి ప్రకాష్,మండల్ ఉపాధ్యేక్షులు పెరువమాళ్ళపల్లి మోహనరావు,ప్రధాన కార్యదర్శిబియ్యవరపు రామకృష్ణ, యువమోర్చఅధ్యక్షులు కుక్కల రాము, మైనారిటీ మోర్చా నాయకులు ఎస్.కె జానీ, తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోండి

**– మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 11 (మనం ప్రతినిధి) :** 2023లో పవిత్ర హజ్ యాత్ర కు వెళ్లే ముస్లింలు తమ వివరాలను ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు తమ యొక్క పాస్పోర్ట్ ఫోటో , ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్పోర్ట్, ఆధార్ కార్డ్, బ్యాంకు పాసుబుక్, కోవిడ్ –19 టెస్ట్ సర్టిఫికేట్ తీసుకుని డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. హజ్ కమిటి. జీఓవీ. ఇన్. వెబ్ సైట్ నందు మార్చి 10 వ తేదీ లోపు ఆన్ లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ అవకాశాన్ని ముస్లింలు సద్వినియోగం చేసుసుకోవాలని కోరారు.

## చత్తీస్‌గడ్, ఒరిస్సా వలస కూలీలకు అవుట్ రిచ్ హెల్త్ క్యాంప్

**– మెడికల్ ఆఫీసర్ ప్రియాంక**



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ప్రియాంక ఆధ్వర్యంలో శనివారం చత్తీస్గడ్, ఒరిస్సా వలస కూలీలకు అవుట్ రిచ్ హెల్త్ క్యాంపు నిర్వహించి, వారి యొక్క రక్త నమూనాలు, గర్భిణీలకు ఆరోగ్య సలహాలు మందులు, చిన్నపిల్లలకు టీకాలు, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వేరే ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులను వారి యొక్క ఆరోగ్య పరిస్థితి రక్త నమూనాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కువగా వలస కూలీల వద్ద మలేరియా, డెంగ్యూ వ్యాధిలో వచ్చే లక్షణాలు ఎక్కువగా ఉంటాయని, వారిని గుర్తించి మందులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పోలమ్మ, హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు, ప్రేమలత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని గెలిపించి చరిత్ర సృష్టిస్తాం

**– తలకిందులుగా తపస్సు చేసినా తెలంగాణలో కాంగ్రెస్ గెలవలేదు.**

**– రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడ్డ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎస్. రంగనాథ్**



**ఇల్లందు, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** ఇల్లందు సింగరేణి జె కె ఓ సి లో శనివారం పిట్ సెక్రటరీ సజీవరావ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో , టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు యస్.రంగనాథ్ పాల్గొని మాట్లాడుతూ మా ఎమ్మెల్యే హరిప్రియ ని విమర్శించడం మీ అవివేకం, ఈ ప్రాంత అభివృద్ధి హరిప్రియ కి ముందు తరువాత అని ఇల్లందు చరిత్ర సాక్షం చెపుతుంది. ప్రజలు రాజకీయాలు కాదు అభివృద్ధి కోరుకుంటున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో రికార్డులు బద్దలు కొట్టే మెజార్టీతో మా యంయల్ఏ హరిప్రియ గెలిచి చరిత్ర సృషించడాన్ని మీరు అడ్డుకోలేరని తెలియజేస్తున్నాం. శ్రీలక్ష్మి ఐఏయస్. తో సింగరేణి చైర్మన్ శ్రీధర్ ని పోల్చటం సబబు కాదు. కాంగ్రెస్ పార్టీ చేసిన పాపానికి ఆమెను బలిపశువును చేసి ఆమెను జైలుపాలు కావడానికి కాంగ్రెస్ పార్టీఏ కారణం. ఇవ్వాళ సింగరేణి దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో ఎన్నో అవారడ్స్ శ్రీధర్ సియండి నేతృత్వంలో సింగరేణి సంస్థ అందుకుంది. అనితర సాధ్యం అనుకున్న 67 మిలియన్ల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి నేడు 70 మిలియన్ల టార్గెట్ తో పరుగులు పెడుతుంది. వేలకోట్ల లాభాలు ఆర్జించి దేశానికి తలమానికంగా నవరత్నాల కు ఆదర్శంగా నిలిచింది. కంపెనీ ఆర్థిక సహకారంతో కొల్బెల్ట్ ప్రాంతంలో అనేక అభివృధి అర్యక్రమాలు జరుగుతున్నాయి. విద్యుత్ రంగంలో 1200 మేగావాట్ల జైపూర్ ప్రాజెక్ట్ అత్యధిక పియల్యఫ్ తో 450 కోట్ల లాభాలు సాధించింది. మరో 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. సోలార్ విద్యుత్ 300 మెగావాట్ల లక్షాన్ని త్వరలో చేరుకోనున్నం , ఐదువేల మందికి కొత్తగా ఉద్యోగాలు, 18000 మందికి డిపెండెంట్ ,పిడి యఫ్,బ్యాక్లాగ్ ఉద్యోగాలు.ఇప్పించుకున్నం...ఇదంతా ముఖ్యమంత్రి కెసీఆర్. సహకారంతో, ఒక సమర్థుడైన చైర్మన్ శ్రీధర్ దూరదృష్టితో సాధించు కుంటు... సింగరేణి నీ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడుతున్న అధికారులను రేవంత్ రెడ్డి జైలుకు పంపిస్తాం అని బెదిరించడం శోచనీయం. జైలుజీవితం గడిపిన వారికి, ఆ పార్టీకి సహకరించిన పాపానీకి అధికారులను జైలు పాలు చేసిన కాంగ్రెస్ పార్టీ వారికి ఇంతకన్నా మంచి ఆలోచనలు ఎందుకు వస్తాయి. మంచి అధికారులను తెలంగాణ ప్రభుత్వం తప్పకుండా కాపడుకంటుంది. టిబిజికెయస్. కూడా మా ముఖ్యమంత్రి లాగే వారికి అండగా నిలబడి వారి సేవలతో సంస్థను మరింత అభివృద్ది పథంలో నడిపించేందుకు సహకరిస్తామని తెలియ జేస్తున్నాం. మరో పదినేలల్లో అధికారం వస్తుందని రేవంత్ రెడ్డి కలలు కంటున్నారు. అసలు ఈ పదినెలలు మిమ్మల్ని ఉంచుతారనే గ్యారెంటీ లేదు. మీరు తలకిందులుగా తపస్సు చేసినా తెలంగాణలో మీ కలలు నిజం కావనీ టిబిజికెయస్ ఇల్లందు ఉపాధ్యక్షులు యస్.రంగనాథ్ విమర్శించారు. ఈ సమావేశంలో పిట్ కార్యదర్శి సంజీవరావు, షిఫ్ట్ ఇంచర్జీ రమేష్ బాబు, అఫీస్ ఇంచర్జి రాజయ్యా, రవీంద్రబాబు, రాజ్కుమార్,కలువల వెంకటేశ్వర్లు, ఆనంద్, మాక్బల్, మహబూబ్ అలి, పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే అసెంబ్లీ తీర్మానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

**– అసెంబ్లీ తీర్మానంను న్యాయ పోరాటం ద్వారా అడ్డుకుంటాం**

**– జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా కమిటీ డిమాండ్**



**పినపాక, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం 11 కులాలను అక్రమ పద్ధతిలో ఎస్టీ జాబితాలో చేర్చడం, అసెంబ్లీ వేదికగా తీర్మానం చేయడం చారిత్రాత్మక తప్పిదమని ఇంత జరుగుతున్న ఆదివాసి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో కల్లుండి గుడ్డిగా ప్రవర్తిస్తున్న తీరు చాలా బాధాకరమని ఆదివాసుల తరపున సీఎం ను ప్రశ్నించ కుండా ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల రామకృష్ణ దొర తీవ్రంగా ఖండించారు. శనివారం జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను అధ్యక్షతన మండల కమిటీ సభ్యులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, వ్యక్తిగత పోకడలతో 11 కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం రూపంలో ప్రకటించిన పద్ధతి ఆదివాసుల యొక్క జీవితాల్లో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే జస్టిస్ చెల్లప్ప కమిషన్ పేరుతో కేవలం రెండు కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని అభిప్రాయాలు సేకరించి నేడు ఏకపక్షంగా 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని ఆదివాసీ బిడ్డలుగా ప్రశ్నిస్తున్నామన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చాలంటే వారి యొక్క ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానం, పరిణామ క్రమంలో సమిష్టితత్వం, ఆహారపు శైలి తదితరఅంశాలను పరిగణలకు తీసుకోవాల్సిందని,కానీ ఏమాత్రం సమర్ధనీయం లేకుండా కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తీర్మానం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.అలాగే శాసనసభలో ఉన్న ఆదివాసి శాసనసభ్యులు చోద్యం చూస్తూ ఈ దుర్మార్గపు చర్యలను అడ్డుకోకపోవడం వారి రాజకీయ భవిష్యత్తును వారే సమాధి చేసుకోబోతున్నట్లు ఉన్నదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని బోయ,వాల్మీకి, కైతీ లంబాడీలు, కిరాతులు, సుదరులు, తదితర 11 కులాలను ఎస్టి జాబితాలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధమని ఇప్పటికే ఎస్టి జాబితాలో అక్రమంగా చేర్చుకోబడిన కొన్ని కులాలను తొలగించాలని ఆదివాసులు ఆందోళన చేస్తున్న క్రమంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా ఎలాంటి విచారణ లేకుండా ఇంకోన్ని కులాలను చేర్చడానికి తీర్మానం చేయడం ఆదివాసుల అభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు.రాజ్యాంగ ఫలాలు సక్రమ పద్ధతిలో 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ఆదివాసులకు అందడం లేదని రిజర్వేషన్లు అనేక అక్రమాలకు చోటుచేసుకుంటున్నాయని ఏజెన్సీ చట్టాలైన భూబదలింపు నిషేధ చట్టం 1/59, 1/70, పేసా, ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టాలు అసలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. గిరిజనేతరుల వలసలు పెద్ద ఎత్తున ఏజెన్సీలో వలస బాట పట్టాయని, ఇది సరిదిద్దాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరేతినట్లుగా వ్యవహరిస్తున్నాయని, మళ్లీ కొత్త కులాలను చేర్చుట ద్వారా ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కొత్త కులాలను చేర్చే విషయంలో కనీసం ఎలాంటి విచారణ, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఏకపక్షంగా తీర్మానం చేయడం చాలా దుర్మార్గం అని, భవిష్యత్తులో కలిసివచ్చే సంస్థలతో, సంఘాలతో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఒక బలమైన ప్రజా ఉద్యమం ద్వారా న్యాయపోరాటం కొనసాగించడానికి సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో దివ్యాంగ జర్నలిస్టులకు ఐదు శాతం కచ్చితంగా అమలు చేయాలి

**– టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని**



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 11 (మనం ప్రతినిధి) :** ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సింగరేణి మహిళా కళాశాల ఆడిటోరియంలో విలేకరులకు రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకు టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, దివ్యాంగవాహిని మాసపత్రిక సంపాదకులు సతీష్ గుండపునేని ఘనంగా స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విలేకరులు, అదేవిధంగా చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విలేకరులకు కల్పిస్తున్న అన్ని సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు ఐదు శాతం కచ్చితంగా అందేలా చూడాలని, అదేవిధంగా చిన్న పత్రికలు నడుపుతూ అనేకమంది విలేకరులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారికి కూడా అక్రేడేషన్తో పాటు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, అందించి వారిని ఆదుకోవాలని విన్నవించారు అనంతరం అల్లం నారాయణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కాళోజీ శ్రీనివాసరావు, డిపిఆర్ఓ శ్రీనివాస్, సున్నం కరుణాకర్, రవీందర్, తారక్ తదితరులు పాల్గొన్నారు.




# పినపాక మండలంలో దేశీ శిక్షణ తరగతులు

**– కంది సుబ్బారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పర్యటించిన డీలర్లు**

**– శిక్షణ తరగతులు విజయవంతం : ఏఈఓ**

**పినపాక, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** పినపాక మండలం గొట్టెల్ల గ్రామంలో దేశీ శిక్షణ తరగతుల్లో భాగంగా వివిధ మండలాలకు చెందిన ఆరవ బ్యాచ్ డీలర్లకు శిక్షణ తరగతులు నిర్వహించామని బయ్యారం వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు తెలిపారు. శనివారం జిల్లాలో వివిధ మండలాలనుండి వచ్చిన డీలర్లు, గొట్టెల్ల గ్రామంలో రైతు కంది సుబ్బారెడ్డి సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రంలో పర్యటించారు. సెమీ ఆర్గానిక్ విధానంలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, యాపిల్ బేర్,జామ,టమాటా తోటలను పరిశీలించి పంటల సాగు విధానం గురించి రైతు సుబ్బారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రైతు సుబ్బారెడ్డి తాను అనుసరిస్తున్న పంటల సాగు విధానాన్ని, సస్యరక్షణ చీడపీడల నివారణ చర్యలను గూర్చి డీలర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో దేశి ప్రోగ్రాం కోఆర్డినేటర్ దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పడిగ నాగయ్య, డీలర్లు పాల్గొన్నారు.

# దర్గమ్మకు నివాళులర్పించిన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

**తల్లాడ, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన పావురాల దర్గమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం ఆమె దశదిన కార్యక్రమం అన్నారుగూడెంలో జరిగింది ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై దర్గమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వీర మోహన రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, సర్పంచుల సంఘం అధ్యక్షులుశీలంకోటిరెడ్డి, ఎంపిటీసీల సంఘం అధ్యక్షులుఆదూరి వెంకటేశ్వరరావు,భారత రాష్ట్రీయ సమితి జోనల్ చైర్మన్ బద్దం కోటిరెడ్డి,తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటి,ఆ పార్టీ మండల నాయకులుదొడ్డ చిన్న శ్రీనివాసరావు, అన్నారుగూడెం రైతు సమన్వయ సమితి అధ్యక్షులుదుగ్గినేని సత్యనారాయణ,తల్లాడ టౌన్ అధ్యక్షులు జివిఆర్, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, నరసింహారావు తదితరులు నివాళులర్పించారు.



# తెలుగుదేశం ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డికి వినతి

**– ఇల్లందు రెవిన్యూ డివిజన్‌గా, కొమరారం, బోడు, సుదిమల్ల లను మండలాలుగా ఏర్పాటు చేయాలి**

**– ఇల్లందు నియోజకవర్గానికి ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసింది.**

**– తెలుగుదేశం పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు ముద్రగడ వంశీ**



**ఇల్లందు, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** ఇల్లందు పోలంపల్లి క్రాస్ రోడ్ ప్రాంతంలో టి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్రలో ఏర్పాటుచేసిన విడిది ప్రాంతంలో శనివారం తెలుగుదేశం పార్టీ బృందం హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా ఇల్లందు కు విచేసిన టీపీపీసీ అధ్యక్షులు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డి ని తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందించింది.ఈ సందర్బంగా ముద్రగడ వంశీ, చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ 2016 లో జిల్లాలు కొత్త మండలలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం అన్నాడు. ఇల్లందు జిల్లా తో పాటు రెవిన్యూ డివిజన్ కొత్త మండలాల ఏర్పాటు చేయాలనీ ప్రజల నుండి వచ్చిన డిమాండ్ ను పక్కనపెట్టి ఇల్లందు నియోజకవర్గంలోని ఐదు మండలాలను మూడు జిల్లా లో కలిపి ఈ నియోజకవర్గంను మూడు ముక్కలు చేసి రెక్కలు తెగిన పక్షీలా ఇల్లందును వదిలి వేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు నియోజకవర్గం కన్నా తక్కువ ఓట్లు, జనాభా కలిగిన ప్రాంతాలను వనపర్తి 28.848, నిజామాబాద్ 66,938 ఓటర్లు ఉన్నా జిల్లాలుగా ఏర్పాటు చేసిన ఈ భా రా సా ప్రభుత్వం ఇల్లందు ను మాత్రం విస్మరించింది అన్ని విధాల అనగదొక్కేసిందని ఇల్లందు డివిజన్లో ఉన్న కామేపల్లి కారేపల్లి లను ఖమ్మం కొలిపి టేకులపల్లి ని కొత్తగూడెంలో కలిపి గుండాల అల్లపల్లిలను పెనపాకలో కలిపి గార్ల బయ్యారం లను మహబూబాబాద్ తో కలిపి ఇల్లందులో నిర్వీర్యం చేసే దురుద్దేశంతోనే ఈ చర్య చేపట్టాడని నిందించారు. ఇల్లందు డివిజన్ పరిధిలోని గుండాల గార్ల బయ్యారం టేకులపల్లి కామేపల్లి కారేపల్లి ఇల్లందు ప్రాంతాలలో వేల కోట్ల రూపాయల బొగ్గు కాకుండా అబ్రకం రాగి ఇత్తడి బైట్ రైట్ ఐరన్ ఇలా అనేక రకాల మినరల్స్ కు నిలయంగా ఉన్న ప్రాంతాన్ని నిర్వీర్యం చేశాడని ఆరోపించారు సీఎం కేసీఆర్, ప్రాంత అభివృద్ధిని కోరుకోవటం కంటే ప్రాంతాన్ని నిర్వీర్యం చేసిండని నిందించారు. ఇల్లందు నియోజకవర్గం పై కక్ష సాధిపుల చేసింది అని వారు అన్నారు, ఎంతో చరిత్ర కల్గిన ఇల్లందు ప్రాంతం ఇప్పుడు తన ఉనికి కోసం పోరాటం చేస్తుంది అని ఈ దుస్థితికి భారాస ప్రభుత్వమే కారణం అనిఈ2016లో అఖిలపక్ష ఆధ్వర్యంలో అనేక కార్యక్రమలు చేశాం అని అలాగే 2022 నుండి సాధన కమిటీ ఆధ్వర్యంలో ధర్నాలు, దీక్షలు, మానవ హారాలు చేస్తూనే ఉన్నాం అని ఇప్పటికి కొమరారంలో దీక్షలు చేస్తూనే ఉన్నారు అని రేవంత్ రెడ్డి కి వివరించారు.మొత్తం ఓపిగ్గా విన్నా రేవంత్ రెడ్డి.ఈ సమస్య పై తాను మాట్లాడ్తానని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ సమస్యలు పరిస్కారం చేస్తాం అని హామీ ఇచ్చరు.ఈ ఈ కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు కారు నర్సన్న, శ్యామ్ తీవరి,వేమూరి సల్మాన్ రాజ్,నూక వెంకటేశ్వర్లు, బాబు, కంది రవి,శిల్ప వెంకటేశ్వర్లు, ముత్యాల రమేష్, రాంగోపాల్ లొద్,గోగేలా రాజేష్,అశోక్, గౌస్,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ముక్కు శ్రీవెద్, వాసం వినీత్,అప్పల రాకేష్, బెజంకి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# నేడు రావెళ్ళ భవనంలో నెల నెల వైద్య శిబిరం

**– నిర్వాహకులు ఏటుకూరి రామారావు**

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** నేడు స్థానిక సిపిఎం కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో నెల నెల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఏటుకూరి రామారావు తెలిపారు. శనివారం స్థానిక రావెళ్ల భవనంలో వైద్య శిబిరం వివరాలను స్థానిక విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య చికిత్సలను అందించడంతోపాటు వంద రూపాయలకే మందులను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మారుతున్న జీవనశైలి వలన నేడు అనేకమంది బీపీ షుగర్ వ్యాధులకు గురవుతున్నారన్నారు. ప్రతి వంద మందిలో 25 మంది ఈ వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. 30 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులకు బిపి షుగర్ వ్యాధులు సంక్రమిస్తున్నాయని అన్నారు. వీటి మందుల కొరకు నెలకు 1000 నుండి 2000 వరకు ఖర్చు వస్తుండడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని సామాన్య ప్రజానీకానికి ఈ ఖర్చులు భరించడం భారంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో సమాజమే దేవాలయంగా ప్రజలే దేవుళ్ళుగా భావించి సామాజిక సేవా భావంతో నిరంతరం రాజకీయాలకతీతంగా పేదల, బాధితుల పక్షాన తన జీవితాంతం కృషి చేసిన అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ పేరుతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రతినెల రెండవ ఆదివారం నిర్వహించడం జరుగుతుందని ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన డాక్టర్లు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. నెలకు సరిపడా బిపి షుగర్ మందులను కేవలం 100 రూపాయలకే అందిస్తారని తెలిపారు. ఇతర వ్యాధులకు కూడా వైద్య సేవలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరాన్ని నేలకొండపల్లి మండలంలోని ప్రజలతోపాటు చుట్టూ ప్రక్కల మండలాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండి (జనరల్ మెడిసిన్) డాక్టర్ కే ధర్మేంద్ర (ఎంబిబిఎస్) వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ సమావేశంలో వైద్య శిబిరం నిర్వాహకులు కె.వి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

**– రామంజి గూడెం సర్పంచ్ పూనెం నిర్మల**



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** మండల పరిధిలోని రామానుజ గూడెం గ్రామ పంచాయతిలో ఎమ్మెల్యే రేగ కాంతారావు ఆదేశాల మేరకు శనివారం విష్ణు మెమోరియల్ ట్రస్ట్ వారిచే అందించిన వాలీబాల్ కిట్లను సర్పంచ్ పూన నిర్మల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కృష్ణ చేతుల మీదుగా తునికి బండల, రాయిలంక, ఇప్పనపల్లి, గ్రామాలకు చెందిన యువకులకు అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగా కాంతారావు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో ఈ ఆట వస్తువులను అందించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నరసింహారావు, రామారావు, గొగేల లక్ష్మయ్య, నరసయ్య, రమేష్, వానపకుల వెంకటేశ్వర్లు, సత్యం తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు శ్రీనివాసరావు పార్థివ దేహానికి ఎమ్మెల్యే సండ్ర నివాళి



**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణం, టి ఆర్ ఆర్ వీధిని చెందినా ఉపాధ్యాయులు అత్తులూరి శ్రీనివాసరావు ఆకస్మిక మరణం చెందగా వారి పార్థివ దేహాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించారు. మృతి పట్ల సంతాపాన్ని తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వీరితోపాటు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, సత్తుపల్లి టౌన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సత్తుపల్లి టౌన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ శంకరరావు, గోగులమూడి బాలాజీ రెడ్డి, వనమా వాసు, నడిపల్లి లక్ష్మీనారాయణ, సాంబ, గుడిమెట్ల గాంధీ, అతులురీ పురుషోత్తం తదితరులున్నారు.

# డాక్టర్ తెల్లం వెంకట్రావును పరామర్శించిన ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్



**భద్రాచలం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** ఇటీవల గుండెపోటు గురై హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొంది, భద్రాచలం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న డాక్టర్ తెల్లం వెంకట్రావు ని భద్రాచలం పట్టణ ప్రముఖులు కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ పట్టణ ప్రముఖులు రోటరీ క్లబ్ బాధ్యులు ఎస్కే అజీమ్ పరామర్శించి వారి ఆరోగ్యం పై చర్చించారు. భద్రాచలం ఏజెన్సీలో అనేకమంది పేదలకు వైద్య సేవలు అందించిన డాక్టర్ వెంకట్రావు త్వరితగతన కోలుకొని మరల ప్రజల సమస్యలపై అదేవిధంగా ప్రజా వైద్యంలో ముందుండి ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజా వైద్యుడిగా పేద ప్రజల పక్షాన వైద్యం చేయాలని ఇరువురు ఆకాంక్షించారు భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ వెంకట్రావు కి ఉండాలని ఆకాంక్షించారు.

# మధిరలో జాతీయ మెగా లోకాదాలతో భాగంగా 1115 కేసులు పరిష్కారం

**మధిర టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** మధిర కోర్టు పరిధిలోని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో జరిగిన మెగా లోక దళతులో భాగంగా 1115 కేసులు పరిష్కారమయ్యాయి. మధిర ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి ధీరజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన మెగా లోకాదాలత్లో భాగంగా శనివారం ప్రధాన జూనియర్ సివిల్ కోర్టులో క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, బౌన్స్ కేసులు అన్నీ కలిపి 577 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా అందుకు జరిమానాగా 10,



19,950 రూపాయలు విధించడం అయినది. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 538 క్రిమినల్ కేసులు పరిష్కారం 2,35,450 జరిమానా విధించడం అయినది. అంతేకాకుండా బ్యాంక్ అదాలకు ద్వారా 37 కేసులు పరిష్కారం అయ్యాయి . 9 సివిల్ కేసులు కూడా పరిష్కారం అయ్యాయి. ఈ సందర్భంగా లోకాదాల యొక్క జయాన్ని దృష్టిలో పెట్టుకొని డి ధీరజ్ కుమార్ మాట్లాడుతూ లోకదాలత్లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం చేసినందుకు న్యాయవాదులకు పోలీస్ వారికి సహకరించిన అందరికీ కూడా న్యాయమూర్తి అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో భారసోసియేషన్ అధ్యక్షులు బి పుల్లారావు తో పాటు సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, జగన్మోహన్రావు చింతల గోపాల్, సిహెచ్ రామరాజు, డి సుబ్రహ్మణ్యం,. శ్రీనివాస్ తో పాటు మధిర పట్టణ సిఐ ఓ మురళి మరియు అన్ని పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఎస్హెచ్ఓలు ఏపీపీలు నాగలక్ష్మి భద్రయ్యలు పాల్గొన్నారు. అదేవిధంగా ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో చిత్రాన్నము పంపిణీ చేయనైనది.

# పాత్రికేయుల శిక్షణ, సంక్షేమం కోసం మీడియా అకాడమీ కృషి

**– తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ**
**– రాష్ట్రంలో 490 పైగా పాత్రికేయుల కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సాయం**
**– 33 కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలు**




**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 11 (మనం ప్రతినిధి)** : పాత్రికేయుల శిక్షణ, సంక్షేమం కోసం మీడియా అకాడమీ కృషి చేస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. శనివారం సింగరేణి మహిళా కళాశాలలో మీడియా అకాడమీ ద్వారా రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాత్రికేయుల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిజం ప్రత్యేకమైన వృత్తి అని, నిలబడి ముందుకు సాగాలని చెప్పారు. పాత్రికేయులకు ఇలాంటి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వస్తున్న అనేక మార్పుల కారణంగా పాత్రికేయులు ఆలోచన చేయాల్సి ఉన్నదని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాలు ద్వారా పాత్రికేయులు విధి నిర్వహణలో మరింత నైపుణ్యాన్ని సాధించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారని చెప్పారు. పాత్రికేయుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు కేటాయించిందని చెప్పారు. కేటాయించిన విధంగా ఇప్పటి వరకు 42 కోట్లు మంజూరు చేసారని వాటిలో ఇప్పటి వరకు 17 కోట్ల రూపాయలు పాత్రికేయుల సంక్షేమానికి వినియోగించినట్లు చెప్పారు. ఇంకనూ 58 కోట్లు మంజూరు కావాల్సి ఉందని, విడతలు వారిగా మంజూరు కానున్నట్లు చెప్పారు. మంజూరు చేసిన నిధుల మూలధనం నుండి పాత్రికేయుల సంక్షేమానికి వినియోగించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 490 పైగా పాత్రికేయుల కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సాయం మంజూరుతో పాటు, ప్రతి నెలా 3 వేల రూపాయలు పింఛను, చదువుకునే పిల్లలకు వేయి రూపాయలు ఉపకార వేతనాలు మంజూరు చేసినట్లు చెప్పారు. కరోనా కష్టకాలంలో 5 వేల మంది పాత్రికేయులకు 7 కోట్ల రూపాయలు సాయం అందించినట్లు చెప్పారు. కరోనా వంటి బయానక పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం పాత్రికేయులను ఆదుకున్నదని ఇదంతా ప్రభుత్వం గుర్తించడం వల్ల సాధ్యమైనట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డులు ద్వారా ఈ ఆరేండ్ల కాలంలో 33 కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలు పాత్రికేయులు వినియోగించుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి ఖమ్మం వచ్చిన సందర్భంలో పాత్రికేయులకు ఇండ్లస్థలాలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఖమ్మంలో ఇంటి స్థలాలు పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని, రానున్న అతికొద్ది రోజుల్లో అన్ని జిల్లాలలో పాత్రికేయులకు ఇంటిస్థలాలు మంజూరు అవుతాయని ఆయన చెప్పారు. కొత్తగూడెంలో కూడా 15 ఎకరాల్లో ఇంటి స్థలాలు ఇవ్వడానికి గుర్తించారని చెప్పారు. ఆధునిక జర్మలిజంపై పాత్రికేయులకు సమగ్రమైన అవగాహన అవసరమని చెప్పారు. పాత 10 జిల్లాలలో 8 వేల మందికి శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. నూతన జిల్లాలు ఏర్పాటు తదుపరి అన్ని జిల్లాలలో ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు మీడియా అకాడమీ ద్వారా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం సోషల్ మీడియా ధోరణులు అనే అంశంపై టైమ్స్ ఆఫ్ ఇండియా ఎడిటర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, నేటి ప్రపంచంలో సోషల్ మీడియా వేగంగా విస్తరించిందని, ఆన్ లైన్ ప్రపంచంలో ఏదీ దాగడంలేదని, కానీ ఇందులో మంచినే గ్రహించాలని, చెడును చెడుగానే చూడాలని విలేకరులకు తెలిపారు. గ్రామీణ వార్తలు అనే అంశంపై సీనియర్ పాత్రికేయులు రమణారావు పాత్రికేయులకు అవగాహన కల్పిస్తూ పాత్రికేయులు క్షేత్రంలో ఉంటేనే విషయం సంగ్రహణ సంపూర్ణంగా ఉంటుందని, వినేదానికన్నా, చూసేదానికే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, టియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి మారుతిసాగర్, సీనియర్ పాత్రికేయులు యోగానంద్, విష్ణువర్ధన్, టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాసరావు, ఖమ్మం అధ్యక్షులు ఆదినారాయణ, వట్టికొండ రవి, సీహెచ్ నరసింహారావు, చంద్ర నరసింహరావు, షఫి, బాలయోగి, అకాడమీ మేనేజర్ వెంకటేశ్, ఓఎస్డీ రహమాన్, వనజ, సీనియర్ పాత్రికేయులు సబ్బతి శివమూర్తి, కొద్దిపాటి చంద్రశేఖర్, జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన మీడియా అకాడమీ చైర్మన్ కు డిపిఆర్ శ్రీనివాస్ మొక్కను బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# మహిళా రిజర్వేషన్లపై బిజెపిది కపట ప్రేమ

**– ఐద్వా మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ**
**– డీవైఎఫ్ఐ రాష్ట్ర యంగ్ ఉమెన్ కన్వెన్షన్ కార్యక్రమం విజయవంతం**



**మధిర, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)**: డి.వై.యఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర కన్వెన్షన్ స్థానిక మధిర పట్టణంలోని వర్తక సంఘం భవన్ లో ఘనంగా ఉత్సాహపూరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువతులతో పట్టణంలో భగత్ సింగ్ సెంటర్ నుండి వర్తక సంఘం సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా కన్వెన్షన్ కి ప్రతినిధులు హాజరయ్యారు.ఈ కన్వెన్షన్ కి ముఖ్య అతిధిగా వచ్చిన మల్లు లక్ష్మీ మాట్లాడుతూ దేశంలో మోడీ, బీజేపీ ఫాసిస్టు పాలనలో యువతుల,మహిళల హక్కులను హరించారని, బీజేపీ పాలిత రాష్ట్రలలో అమ్మాయిలపై,మహిళలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.యువతుల,మహిళల రక్షణకు బీజేపీ,మోడీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో విఫలం చెందారని ఆమె అన్నారు.ఫాస్ట్ ట్రెక్ కోర్టులను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్.పార్లమెంట్ లో బీజేపీ, మోడీ ప్రభుత్వానికి మెజార్టీ సభ్యులున్న 33 శాతం రిజర్వేషన్లను ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రశ్నించారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల సాధనకై, మహిళ సాధికారతకై సమరసీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆమెపిలుపునిచ్చారు.అనంతరం మరో ముఖ్య అతిధిగా ఇంటర్మీడియట్ బోర్డ్ మాజీ సభ్యులు ప్రముఖులు కర్నాటి.రాంమోహన్ రావు హాజరై మాట్లాడుతూ యువతులు,మహిళలు అన్ని రంగాలలో రాణించాలని,వారే సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోసిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కోట.రమేష్, అనిగంటి.వెంకటేష్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మద్దాల.ప్రభాకర్, షేక్. బసిరుద్దీన్, డి.వై.యఫ్.ఐ యంగ్ ఉమెన్ రాష్ట్ర నాయకులు పఠాన్.రొస్ని ఖాన్, శృతి, ఉష,మానస, మౌనిక, శ్రీలక్ష్మి, స్వప్న, యస్.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి వడ్రణపు.మధు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,జిల్లా నాయకులు వీరబాబు, నరేష్,శ్రీను,విజయ్,సైదులు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిని కలిసిన ఎడవల్లి కృష్ణ

**– కొత్తగూడెంలో యాత్ర చేస్తానని హామీ**



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 11 (మనం ప్రతినిధి)** : పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేస్తున్న హత్ సే హత్ జోడో యాత్ర లో భాగంగా ఇల్లందులో రేవంత్ రెడ్డినిటిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. అనంతరం ఎడవల్లి మాట్లాడుతూ, హత్ సే హత్ జోడో యాత్ర కొత్తగూడెం నియోజకవర్గంలో చేయాలని కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట ప్రజలు మి రాక కోసం ఎదురు చూస్తున్నారని, యాత్ర విజయవంతం చేసే బాధ్యత తనదనీ రేవంత్ రెడ్డి కి వివరించారు. దానికి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా యాత్ర కొత్తగూడెం లో కూడా చేస్తానని ఏడవల్లి కృష్ణకి హామీనిచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, కొత్తగూడెం బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, పైడిపల్లి మనోహర్, బత్తుల వెంకటేశ్వరరావు, సారంగాఫణి, వేమారెడ్డి, ఫైజుద్దీన్,చంద్రగిరి సత్యనారాయణ, వెలెటి వెంకటేశ్వర్లు, కొండ వెంకన్న గౌడ్, జక్కుల శ్రీనివాస్,భూక్యా శ్రీనివాస్,శనగ లక్ష్మణ్, గడ్డిగుట్ట నరేష్,పక్రొద్దిన్, సలిగంటి శ్రీనివాస్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# కారు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి



**దమ్మపేట, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అచ్యుతాపురం గ్రామం వద్ద కారు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలకు వెళితే చిన్న తిరుపతి వివాహ వేడుకై వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో అచ్యుతాపురం స్టేజి వద్ద ఉన్న చెట్టును ఢీకొని చలమప్ప గూడెం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అత్తులూరి వెంకట శ్రీనివాసరావు అక్కడక్కడే మృతి చెందాడు. ఆ కారులో భార్య, కూతుర్లు, అల్లుడు ఉన్నట్లు వారికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి పంపించడం జరిగింది. విషయం తెలుసుకున్న వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తపరిచారు..

# ఎస్సీ వర్గీకరణపై బిజెపి నిర్లక్ష్యం ధోరణి మంచిది కాదు : సునీల్ మాదిగ



**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)**: బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్న వర్గీకరణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వం పై మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 13న జరుగు జాతీయ రహదారి దిబ్బంధం జరుగుతుందని మాదిగల ఆవేదన ఆగ్రహం బిజెపి కి నిరసన సగ రూపంలో జాతీయ రహదారి దిర్బంధం జరుగుతుందని కేవలం ఇది ఆరంభం మాత్రమే కచ్చితంగా ప్రత్యక్ష యుద్ధం భవిష్యత్తులో చూస్తుందని విజ్ఞప్తులు వినతి పత్రాలతో కూడిన ఉద్యమం ఉండదని దాడికి ప్రతి దాడి చర్యకు ప్రతి చర్య తప్పదని మాదిగ బిడ్డల నుంచి భవిష్యత్తులో బిజెపికి బంగపాటు తప్పదని హెచ్చరించారు.ఈ జాతీయ రహదారి దిర్బంధం మాదిగ ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ ఒక ప్రకటన లో కోరారు.

# పదవి వ్యామోహం కోసం టీబీజీకేఎస్‌లో చేరిన నీవు కేడర్ గురించి మాట్లాడుతున్నావా...

## – ఇల్లందు ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం



**ఇల్లందు, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)** : ఇల్లందు ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం క్యాడర్ లేని యూనియన్ ఐ ఎన్ టి యు సి అన్న తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం నాయకుడా టి ఎన్ టి యు సి యూనియన్ నుండి ఎంతమంది క్యాడర్ ను తీసుకువచ్చి టీబీజీకేఎస్ లో చేర్పించినావు చెప్పగలవా నాయక. కేవలం ముగ్గురితో జాయిన్ అయిన నువ్వు ఎంత మంది కార్యకర్తలను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో నువ్వు వైస్ ప్రెసిడెంట్ అయినంక ఎంతమందిని చేర్పించినవ్ చెప్పగలవా. నేను ఇల్లు కట్టి రంగులేసి బొట్లు పెట్టిన తర్వాత నీవు తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘంలో మీ పదవియామోహం కోసం ఒక నాయకుడు జీవితాన్ని ఒక కుటుంబాన్ని నాశనం చేసిన ఘనత నీది. ఐ ఎన్ టి యు సి లో క్యాడర్ లేదని అంటున్నావు. కాంగ్రెస్ పార్టీ కుంభకోణాల పార్టీ అంటున్నావు. గురిగింజ తన కింద ఉన్న నలుపును మరిచిపోయి తన నాయకురాలు లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్న విషయాన్ని మరిచి కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కాదు అని ఆ నాయకుడికి మేము తెలియజేస్తున్నాం. ఏనాడైనా మీరు వేరే యూనియన్ లో( ఐ ఎన్ టి యు సి) జిల్లా నాయకుడిగా కొనసాగినప్పుడు ప్రైవేటు పరానికి వ్యతిరేకంగా పనిచేసిన చరిత్ర నీకు ఉందా. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రైవేటు పరంలో నీ పాత్ర ఎంతుందో కార్మికులందరికీ తెలుసు. ప్రైవేట్ పరానికి వెతిరేకం అని మీరు అంటున్న మాట శుద్ధ తప్పు.

ఐ ఎన్ టి యు సి కి క్యాడర్ లేకపోతే రేపు ఎన్నికల్లో మీ బలం ఎంత నా బలం ఎంత తెలుసుకుందాం దమ్ము ధైర్యం ఉంటే సింగరేణిలో ఎన్నికలకు ఆదేశించామని మీ ముఖ్యమంత్రి కి చెప్పండి. అసెంబ్లీలో ప్రైవేట్ కు వెతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేసి చూయించమని మేము మీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. ఆర్ ఎస్ పార్టీ ఎంపీలు. పార్లమెంట్లో ఎందుకు దీని ప్రస్తావించటం లేదు మా పార్టీ ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి ప్రస్తావన చేసిన మీరు మీ పార్టీ నాయకులు ఏమి మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నది మీరు మేము కాదని జగన్నాథం పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును జయప్రదం చేయండి



**ఖమ్మం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)** : ఖమ్మం నగరంలో శనివారం అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో డాక్టర్ కె.వి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథుగా డా చీమ శ్రీనివాస్ పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదసు పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు . ఈ నెల 12న ఆదివారం మధ్యాహ్నం 1.00 గంల – సాయంత్రం 6.00 గం వరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదసు జరుగుతుందని తెలిపారు. తొలిదశ , మలిదశ ఉద్యమ కారులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని వెంటనే ఏర్పాటు చేసి 10 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో 20% తెలంగాణ ఉద్యమకారులకు కేటాయించాలి , నామినేటేడ్ పదవులలో ఉద్యమకారులకి ప్రాధాన్యత కల్పించాలి , ఉద్యమకారులకి పెన్షన్, ఉచిత బస్సు మరియు ట్రైను పాసులను అలాగే ఆరోగ్య కార్డులను 300 గజాల ఇంటి స్థలాన్ని వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని , తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి గౌరవించాలి , అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి , ప్రభుత్వ ఉద్యోగాలలో విద్యార్థి ఉద్యమకారులకి కోట కేటాయించాలనే అంశాలపై ఈ సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి రంగారావు, పాలకుర్తి కృష్ణ, ఎస్. నరసయ్య , రైస్ అన్వర్ , మంచికంటి నరేష్ , నెల్లూరి అచ్యుత రావు, కాసాని నాగేశ్వరావు, పగడాల నరేందర్, అబ్బాస్, అమరగాని శ్రీను, బుక్య రాంబాబు, బచ్చల పద్మాచారి, మందడపు శంకర్ రావు, అసిఫ్, బురాన్, రవిచంద్ర చౌహాన్, దాసరి శీను, నాగుల్ మిరా, బుక్య శ్రీనివాస్ నాయక్, బెజ్జంకి ప్రభాకర చారి, పెరుగు వెంకటరమణ యాదవ్ , పాల్లెపు సోమరాజు , అబ్దుల్ రెహమాన్, ఉపేంద్ర నాయక్ , కొమ్ము ప్రసాద్, సలీం, వీరన్న నాయక్, రవి గౌడ్, దోడ్డ శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల నాగరాజు, చెరుకుపల్లి నాగేశ్వరరావు, అడపా ప్రవీణ్, కాసిం ఖాన్, కొట్టే సుధాకర్ , గోపే నాగేశ్వరావు, లాలయ్య, రవీందర్, వీరాస్వామి, పి.శ్రీనివాసగౌడ్ పాల్గొన్నారు. కొత్తగూడెం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్గా మసూద్ ఎన్నికయ్యారు .

# ఫారెస్ట్ అధికారులు రహదారులకు అనుమతులు ఇవ్వాలి

**– పోడుభూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలి**
**– జిల్లాలో 2 లక్షల 92వేల ఎకరాలకు పోడు పట్టాలు ఇవ్వాలి**
**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)** : ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న పోడు భూములు అన్నింటికీ పట్టాలి వాళ్ళని, జిల్లాలో 2 లక్షల 92వేల ఎకరాలు ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారులు రహదారులకు, త్రీఫేస్ విద్యుత్తు లైనులకు అనుమతులు ఇవ్వాలని, ఆళ్లపల్లి నుండి అని శెట్టిపల్లి వరకు రెండు లైన్ల రహదారికి నిధులు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...... కెసిఆర్ అసెంబ్లీలో 11 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇస్తానన్న మాటను మేము స్వాగతిస్తున్నామని అలాగే ఆంక్షలు లేకుండా సాగులో ఉన్న జిల్లాలో 2 లక్షల 92 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం గిరిజనులకు గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని . ఫారెస్ట్ అధికారులు ఏజెన్సీలో రహదారుల అభివృద్ధిలో అడ్డుపడకుండా రహదారులకు త్రీఫేస్ విద్యుత్తు లైనులకు అనుమతులు ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రతి మండల కేంద్రానికి రెండు లైన్ల రహదారులు ఉన్నాయని ఆళ్లపల్లి మండల కేంద్రానికి రెండు లైన్ల రహదారి లేదని అధికారులు ప్రభుత్వం వెంటనే ఆళ్లపల్లి మండల కేంద్రానికి అని శెట్టిపల్లి నుండి రెండు లైన్ల రహదారికి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరెడ్ల రాంబాబు, వార్డు సభ్యులు రేసు సురేందర్, మండల నాయకులు పరమ ఇమ్మానియేల్, మెస్సు శ్రీనివాస్, దీకొండ మల్లేష్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య విద్యార్థుల సస్యభారత్ కార్యక్రమం

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)** : మహబూబాబాద్ జిల్లాలో ప్రతిష్టాత్మకమైన మల్యాల లోని జివిఆర్ రీసెర్చ్ సెంటర్లో శ్రీ చైతన్య విద్యార్థులు సస్యభారత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కేవలం తరగతి బోధన మాత్రమే కాకుండా అన్ని రంగాలపై అవగాహన కార్యక్రమం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ద్వారా సస్యభారత్ కార్యక్రమాన్ని తీసుకొని క్షేత్రీయ స్థాయిలో రైతుల జీవన విధానం మరియు వారు దేశానికి చేస్తున్న సేవలను అవగాహన చేసుకోవడానికి జేవీఆర్ రీసెర్చ్ సెంటర్ కి వెళ్లి స్వయంగా వీక్షించి ప్రత్యక్ష అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రైతులతో ,సైంటిస్టులతో నేరుగా మాట్లాడి వారు చేస్తున్న వ్యవసాయ రంగ సేవలను, వారు పండించే పంటలను వాటి సేంద్రియే విధానాలను పండిస్తున్న పలు రకాల పంటల కాలాలను రైతులు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని చాలా ఆనందాన్ని వ్యక్తపరిచారు అంతేకాకుండా ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న ఆహారపు అలవాట్లకు ప్రస్తుత జనం అవలంబిస్తున్న పాశ్చాత్య ఆహారపు అలవాట్లు వాటి వల్ల వచ్చే నష్టాలను తెలుసుకొని సేంద్రియ పంట ద్వారా వచ్చే ఫలాల పట్ల లాభాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆరే జయ ప్రకాష్, జేఏసీ నాగేంద్ర, వైస్ ప్రిన్సిపల్ భార్గవి, డి లక్ష్మీనారాయణ, ఏవో సుధాకర్, సిసిఐ ఇన్చార్జ్ ఉపేందర్ తో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అదృశ్యం.... ఆచూకీ లభ్యం

## గంటల వ్యవధిలోనే కేసును చేధించిన పోలీసులు

**కల్లూరు ఫిబ్రవరి 11(మనం న్యూస్)**: మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇద్దరు విద్యార్థినీలు అదృశ్య మయ్యారనే సమాచారాన్ని తెలుసుకున్న పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై గంటల వ్యవధిలోనే విద్యార్థినిల ఆచూకీ కనుగొన్నారు. పెనుబల్లి సిఐ హనోక్ ఆధ్వర్యంలో విశ్వాసనీయమైన సమాచారం మేరకు విద్యార్థులు ఆచూకీ కనుగొనడంతో పోలీసుల పనితీరుని మండల ప్రజలు అభినందించారు. వివరాల్లోకెళితే మండల కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థినిలు శనివారం ఉదయం సుమారు 8 గంటల సమయం నుండి హాస్టల్ ప్రాంగణంలో కనిపించకపోవడంతో కళాశాల ప్రిన్సిపాల్ , సిబ్బంది సహకారంతో పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. వెంటనే స్పందించిన స్థానిక ఎస్సై రఘు కళాశాలలో ప్రాథమిక పరిశీలన చేసి, అనంతరం కేసు నమోదు చేయడం జరిగింది. సీఐ హనోక్ ఆదేశాల మేరకు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు ప్రారంభించిన గంటల వ్యవధిలోనే విద్యార్థులు ఆచూకీ కనిపెట్టడం జరిగింది. విద్యార్థుల ఆచూకీ కనిపెట్టడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది, తోటి విద్యార్థినిలు ఆనందం వ్యక్తం చేశారు. హాస్టల్ ప్రాంగణం నుంచి విద్యార్థులు ఎందుకు వెళ్లారనే సమాచారం తెలియాల్సి ఉంది. ప్రస్తుతం విద్యార్థినిలు హైదరాబాద్ సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లో సురక్షితంగా ఉన్నట్లు సీఐ హనోక్ తెలియజేశారు.

# కల్లూరులో కలకలం రేపిన చైన్ స్నాకింగ్

**కల్లూరు ఫిబ్రవరి 11(మనం న్యూస్)**: మండలంలో ఓ మహిళ వద్ద నుండి నాలుగున్నర తులాల బంగారాన్ని చైన్ స్నాకర్స్ అపహరించకపోయారనే విషయం తెలిసిన దగ్గర నుండి మండల ప్రజల్లో కలకలం రేపుతుంది. మండల కేంద్రంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం సమీపంలో పసుమర్తి సుశీల భర్త హనుమంతరావు కిరాణా షాపు నుండి వస్తుండగా టు వీలర్ పై ముగ్గురు యువకులు అటువైపుగా వచ్చి మాట్లాడుతున్నట్లు నమ్మించి నాలుగున్నర తులాల బంగారాన్ని అపహరించకపోయారు సుమారు 1,95,000 రూపాయల ఖరీదైన బంగారం అపహరించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే స్పందించిన స్థానిక ఎస్సై పి రఘు ఘటన స్థలానికి చేరుకొని సమీపంలో ఉన్న సిసి పుటేజ్ ఆధారంగా దర్యాప్తు మొదలుపెట్టారు. చైన్ స్నాకర్స్ ను సాధ్యమైనంత త్వరగా పట్టుకొని బాధితులకు న్యాయం చేస్తామని తెలియజేశారు.

# తీర్థాల జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు

## – పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు.నిర్వహుకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్ , ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకొవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (ఎల్అండ్ఓ) సుభాష్ చంద్రబోస్, రూరల్ ఏసీపీ భస్వారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి రామోజీ రమేష్, ఎస్బి ఎసిపి ప్రసన్నకుమార్ రూరల్ ఎమ్మార్వో సుమ, తీర్థాల సర్పంచ్ బాలు, రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్సు రవి పాల్గొన్నారు.





# పీహెచ్సీకి కుర్చీల వితరణ

## – సామాజిక సేవలో పిఎస్ఆర్ ట్రస్ట్ పరిశ పుల్లయ్య

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** సామాజిక సేవకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అం కితమై పని చేస్తుందని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు సామాజికంగా సేవలు చేయడమే కాకుండా సేవలు అందించే వారికి ట్రస్ట్ దన్నుగా నిలుస్తుందన్నారు. శనివారం స్థానిక బైపాస్ రోడ్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (మామిళ్లగూడెం)కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా పరిశ పుల్లయ్య మాట్లాడుతూ విద్య సామాజిక అభివృద్ధికి ట్రస్ట్ కృషి చేస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు విధాలుగా ఆరోగ్య పరమైన సేవలను అందిస్తున్నారని సేవలు అందించిన సిబ్బంది అభినందనీయులన్నారు. వైద్యో నారాయణో హరి అన్నట్లుగా అనేక మంది ప్రాణాలను కాపాడుతున్న వైద్య సంస్థలకు సహకారం అందించే అవకాశం రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. మున్ముందు కూడా మరిన్ని సేవలను ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.



రాంనారాయణ, అరసం జిల్లా బాధ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, మాజీ ఎంపిపి యర్రా బాబు, సిబ్బంది డాక్టర్ నాగమణి, డాక్టర్ హరినాథబాబు, సంధ్యారాణి, లక్ష్మి, శ్రావణి, పద్మ, రాజేశ్వరి, హేమలత, చంద్రమణి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు సింగరేణి ఆధ్వర్యంలో ఏరియా 39 మెగా వాట్

## సింగరేణి సోలార్ ప్లాంట్ వార్షిక తనిఖీ నిర్వహణ

**ఇల్లందు, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి ఏరియాలోని సింగరేణి సంస్థ నిర్మించినటువంటి 39 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ తెలంగాణ శ్రీనివాస్ వారి బృందం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా వారు ఇన్వర్టర్స్, మెయిన్ కంట్రోల్ రూమ్, బ్యాటరీ బ్యాంక్, గ్రిడ్ కనెక్షన్స్ సోలార్ ప్యానల్స్ ను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెంరాజు,ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్రావు,ఎజియం(బి.హేచ్.ఇ.ఎల్)రాంచ ందర్, డిజీఎం వర్క్ షాప్ శేఖర్ బాబు,డివై.యస్ఇ వీరానాయక్ తదితరులు పాల్గొన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కార్యక్రమం. సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా ఆజాధీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ పై అవగాహన అనే అంశంపై 101వ వారం కార్యక్రమా0 ఇల్లందు జి.యం.కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెంరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడడంవల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. కాలనీల్లో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా అనర్థాలను తొలగించ వచ్చాని,అందరు వీలైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి నార సంచులు వాడాలని అన్నారు.కార్యక్రమంలో యస్ఓటు జి ఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘంఅధ్యక్షులుశ్రీనివాసు,ఎజియం(ఇఎం)జి.ప్రభాకర్ రావు,ఎజియం(ఐఇ)గిరిధరరావు, డి.జి.యం (పర్సనల్) జి.వి మోహన్ రావు, డిజీఎం (వర్క్ షాప్) శేఖర్ బాబు, ఇతర అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# రేపు ఎస్బీఐ ఎదుట సిపిఐ ధర్నా

## – సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** రైతాంగ వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బడ్జెట్ను నిరసిస్తూ అదానీ వ్యవహారానికి సంబంధించి జెపిసి వేసి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న (సోమవారం) ఎస్బిఐ బ్యాంకు ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదానీ స్టాక్స్ కుంభకోణంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఆందోళన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసి అపర సంపన్నుడిగా ఎదిగిన అదానీ వెనుక మోడీ హస్తం ఉందని ప్రసాద్ ఆరోపించారు. అదానీ ఆస్తులకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరిపేంత వరకు సిపిఐ పోరాడుతుందని ప్రసాద్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు నెహ్రూ నగర్లోని పాత సిపిఐ కార్యాలయం వద్దకు చేరుకోవాలని ఆయన కోరారు. వైరా రోడ్డులోని ఎస్బిఐ ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

### సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో

# ఇరువురు విద్యార్థినిలు అదృశ్యం





**కల్లూరు టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** కల్లూరు.పట్టణంలోని ఎన్ఎస్పి లో గల సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎం ఈ సి చదువుతున్న ఇద్దరు విద్యార్థినీలు అదృశ్యం అయినట్లు పట్టణ ఎస్ఐ రఘు తెలిపారు. ఈ కళాశాలలో ఇంటర్ ఎంఈసి చదువుతున్న జి.ఆశ్రిత,(17), సిహెచ్ నిషిధ,(17) శనివారం ఉదయం నుంచి కళాశాలలో కనిపించలేదని, వారిరువురూ ఆకుపచ్చ టీషర్టు, మెరూన్ కలర్ ప్యాంట్లు ధరించారని తెలిపారు. వీరి ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా కల్లూరు పోలీస్ వారికి ఈ సెల్ నెంబర్ 8712659171 ద్వారా సమాచారం అందించాలని పట్టణ ఎస్ఐ రఘు కోరారు.

### యస్.బి.ఐ.టి. కళాశాలలో

# ముగిసిన 5 రోజుల పైథాన్ శిక్షణా కార్యక్రమం



**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** నగరంలోని ప్రముఖ యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో గత 5 రోజులుగా స్వేచ్ఛా పౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 'డేటా విజువలైజేషన్ యూసింగ్ పైథాన్' అను వర్క్ షాప్ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు పైథాన్ ఆవశ్యకత చాలా అవసరం అని ప్రస్తుత ప్రపంచంలో పైథాన్ పై మరిన్ని ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి మాట్లాడుతూ. విద్యార్థులకు మరిన్ని వర్కషాప్, ఇంటర్న్షిప్ అందించడానికి టి.పి.ఒ. సెల్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి 5 రోజుల వర్క్ షాప్లు మనిన్ని నిర్వహిస్తామన్నారు. ఈ వర్క్ షాప్ లు ఇదివరకు మూడవ మరియు చివరి సంవత్సర విద్యార్థులకు మాత్రమే జరిగేవి. ఈ సంవత్సరం నుండి ద్వితీయ సం విద్యార్థులకు ప్రారంభించామన్నారు. ఈ వర్క్ షాప్కు సహాయసహకారాలు అందించిన స్వేచ్ఛ పౌండేషన్ సభ్యులను అభినందించారు.స్వేచ్ఛ పౌండేషన్ సభ్యుడు నరేంద్ర మాట్లాడుతూ టాప్ ఇంజనీరింగ్ కళాశాలలు విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసి వర్క్ షాప్లు నిర్వహించేవారు. కాని యస్.బి.ఐ.టి. కళాశాల మాత్రం విద్యార్థులకు ఏమాత్రం భారం లేకుండా కళాశాల ఫీజులు పూర్తిగా భరించడం అభినందనీయమన్నారు.తదనంతరం మెరుగైన ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేశారు. స్వేచ్ఛ పౌండేషన్ సభ్యులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్స్, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జి. సుభాష్ చందర్, జి: ప్రవీణ్ కుమార్, హెచ్.ఓ.డిలు డా బి. రవికుమార్, డా కె. అమిత్ బిందాజ్, డా టి. చరన్ సింగ్, సురేష్. టి.పి.ఒ. లు ఎ. మల్లికార్జున్, ఎన్. సవిత పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఆజిఎస్ నిధుల కేటాయింపులో వివక్ష

**– మూడేళ్లుగా నిధుల కేటాయింపు లేదు విలేకరుల సమావేశంలో సర్పంచ్, సిపిఐ నాయకులు**




**ఖమ్మం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):**
చింతకాని మండలంలో సిపిఐ గ్రామ పంచాయతీల పట్ల అధికారులు వివక్ష ప్రదర్శిస్తున్నారని రాఘవాపురం గ్రామ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ పంచాయతీల్లో సిసి రోడ్లకు నిధులు కేటాయించాల్సి ఉండగా అధికారులు కొన్ని గ్రామ పంచాయతీలపై వివక్ష ప్రదర్శిస్తున్నారని గడచిన మూడేళ్లుగా సిపిఐ గెలుపొందిన రాఘవాపురం కోడుమూరు, కోమట్లగూడెం గ్రామాలకు ఒక్క రూపాయి కూడా సిసి రోడ్లకు ఈజిఎస్ నిధులు కేటాయించలేదన్నారు. శనివారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో గోవిందరావు మాట్లాడుతూ ఈజిఎస్ పనిదినాలకు ఖర్చు చేసిన మొత్తంలో 40 శాతం సిమెంటు లేదా ఇతర పనులకు కేటాయించాల్సి ఉండగా అధికారులు ఎందుకు వివక్ష ప్రదర్శిస్తున్నారో అర్థం కావడం లేదని గోవిందరావు ఆరోపించారు. రాజకీయ వివక్ష ప్రదర్శిస్తూ నిధులు కేటాయింపు జరుపుతున్నారని పక్షపాత వైఖరి కారణంగా కొన్ని గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆయన ఆరోపించారు. 2022-23 సంవత్సరానికి గాను 6,709 పని దినాలు రాఘవాపురం గ్రామ పంచాయతీలో జరగగా ఇందుకు సంబంధించి 11 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని ఇందుకు సంబంధించి మెటీరియల్ కాంపోండ్ కింద రూ.2.36 లక్షలు రావాల్సి ఉండగా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. అదేవిధంగా 2021-22లో రూ. 4.24 లక్షలు, 2020-21కు సంబంధించి సుమారు రూ. 17 లక్షలు రావాల్సి ఉండగా. ఒక్కరూపాయి కూడా రాఘవాపురం గ్రామ పంచాయతీకి ఈజిఎస్ నిధులు కేటాయించ లేదన్నారు. రెండు సంవత్సరాల తర్వాత బస్వాపురం గ్రామానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించిన అది స్థానిక నాయకులకు అప్పగించారని అధికార పార్టీ నాయకులు చెప్పిన చోట తీర్మానం చేయాలని ఒత్తిడి తీసుకు వస్తున్నారని గోవిందరావు ఆరోపించారు. ఈజిఎస్ నిధుల కేటాయింపులో రాజకీయాల కారణంగా గ్రామ పంచాయతీలు అభివృద్ధి నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. మండలంలో ప్రత్యేకంగా స్థానిక అధికార పార్టీ నాయకులు, అధికారులు సిపిఐ గ్రామ పంచాయతీలపై తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నారని కక్షపూరిత వైఖరి నష్టం చేస్తుందన్నారు. అధికారుల తీరు మారకపోతే ఏకమొత్తంగా వార్డు సభ్యులతో సహా రాజీనామాలు చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులను కాదని తమకు కొప్పు కాసే నేతలను ప్రోత్సహించడం ఏమిటని గోవిందరావు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు ఈ కక్షపూరిత వైఖరిని విడనాడి ఈజిఎస్ నిధుల్లో 40 శాతం రావాల్సిన వాటిని అన్ని గ్రామ పంచాయతీలకు కేటాయించాలని లేనిపక్షంలో రాజీనామాలతో పాటు ఆందోళనలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్రావు, సిపిఐ మండల నాయకులు నక్కనబోయిన కృష్ణ, వేమిరెడ్డి సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**బోనకల్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :**
మండలంలో యార్లగడ్డ చిన్న నరసింహ మనవరాలి కుమారుడి బారసాల ఇటీవల జరగగా వారి ఇంటికి వెళ్లి చిన్నారిని ఆశీర్వదించారు అనంతరం బోనకల్ ఎస్సార్ కళ్యాణ మండపంలో జరుగుతున్నటువంటి జూపల్లి వెంకటేశ్వర్లు మనవడి బారసాల కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బానోతు కొండ చావా వెంకటేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీను పోటు వెంకటేశ్వర్లు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పిఓడబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో

# బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా కరపత్రం ఆవిష్కరణ



**బోనకల్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :**
మండలంలో లక్ష్మీపురం గ్రామంలో బెల్టుషాపులకు వ్యతిరేకంగా కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది ముఖ్యంగా మహిళలు లిక్కర్ మద్యం వల్ల తీవ్రమైన ఆర్థిక కుటుంబం సమస్యలు ఎదుర్కొంటున్నారు అనేక రకాల హింసలకు గురవుతున్నారు గ్రామాలలో ఉదయం పూట పురుషులు కొందరు తాగి కనీసం పనులు కూడా వెళ్లట్లేదు అని వారన్నారు రోడ్లు పక్కన అరుగుల మీద చెట్ల కింద నిద్రపోతున్నా పరిస్థితులు దాపరించాయి బెల్టుషాపులు అందుబాటులో ఉండటం వల్ల తాగుడు ఎక్కువైతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు లిక్కర్ మద్యాన్ని మంచినీళ్లు లాగా పారిస్తున్నారు మండల వ్యాప్తంగా 200 పైగా బెల్టు షాపులు నడుస్తున్నట్లు అంచనా లక్ష్మీపురం చాలా చిన్న గ్రామం ఇక్కడ 9 బెల్టు షాపులు నడుపుతున్నారు ఇక్కడ నుండి మూడు నాలుగు గ్రామాలకు సప్లై చేస్తున్నారు మండల కేంద్రాల నుండి మద్యం సప్లై చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు మండల వ్యాప్తంగా ఉన్న మహిళలందరూ కూడా వీటికి వ్యతిరేకంగా పోరాడాలని ఎమ్మార్పీ రేట్లు కంటే అధిక రేట్లు అమ్ముతూ ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారని వారు ఆరోపించారు సారా వలన అనేక కుటుంబాలు ఇబ్బందులు పాలవుతున్నాయి కొందరు అనారోగ్యం పాలై సరైన వైద్యం చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు మండల వ్యాప్తంగా నడుస్తున్న నడిపిస్తున్న బెల్టు షాపులను బందు చేయాలని వారి కోరారు ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు మండల్ నాయకురాలు జానకమ్మ మరియు రాణి కృష్ణవేణి రజిని పెద్దప్రోలు వెంకటేశ్వర్లు లక్ష్మయ్య వీరబాబు గోవిందరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బిజెపి పట్టణ కార్యాలయంలో పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :**
పాల్వంచ బిజెపి పార్టీ కార్యాలయంలో పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమం పట్టణ అధ్యక్షులు మానుపూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బిజెపి నాయకులు దీనదయాళ్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. వారి అంత్యోదయ ఆశయాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రాపాక రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధులు జైన్ భేమాల్, పోనిశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు కటికల రంజిత్,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గంధం నాగేంద్ర ప్రసాద్, కళ్యాణ్ తాటికొండ,మాలోత్ ప్రశాంత్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేగా చొరవతో ఆరోగ్య ఉప కేంద్రానికి రానున్న విద్యుత్ సౌకర్యం

**– బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు**

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :**
మండల కేంద్రంలోని మర్కోడు ఆరోగ్య ఉపకేంద్రం సబ్ సెంటర్ కి ఎన్నో సంవత్సరాల నుండి కరెంట్ సదుపాయం లేక వైద్యులు , రోగస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అయితే భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ రేగ కాంతారావు మండల కేంద్రంలో పలు ప్రారంభోత్సవాలలో వచ్చిన సమయంలో ఆరోగ్య ఉప కేంద్రానికి కరెంటు సదుపాయం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ వైద్య అధికారులు స్టాప్ నర్సులు వారి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే వారు స్పందించరనీ నేటి రోజు రేగా ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు సర్పంచుల సంఘం అధ్యక్షుడు మరోక్కడు సర్పంచ్ కొమరం శంకర్ బాబు సింగిల్ ట్రాన్స్ఫారం , వల్ల అదనంగా 21 కుటుంబాలకు ప్రయోజనం పొందగలుగుతారనీ



నూతన స్తంభాలు సింగల్ ట్రాన్స్ఫర్ మంజూరు చేయాలని వారికి తెలియజేయడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమరం వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమూరి రాంబాబు, రవి, వెంకటేశ్వర్లు, రాంబాబు, వెంకన్న, యూత్ నవీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :**



మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఇటీవల ఓ వ్యక్తిపై మహిళా దాడి చేయగా మనస్థాపానికి గురైన పల్లెల చిరంజీవి 34 సంవత్సరాలు పురుగుల మందు తాగడంతో గమనించిన రైతులు వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా వైద్య చికిత్స పొందుతూ శనివారం చెందాడు మృతుని భార్య పల్లెల జ్యోతి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నా ఆశా ఆశయం మధిర గడ్డపై బిఆర్ఎస్ జండా ఎగరాలి

- మధిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తా...
- భావి భారత ప్రధానిగా సీఎం కేసీఆర్ ని చూడబోతున్నాం
- విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి

**మధిర, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):**

తన ఆశ ఆశయం మధిర గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరాలనేదని మంత్రి హరీష్ రావు కేటీఆర్ స్పష్టమైన హామీల తోనే మధిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తానని, బిజెపి లాంటి జాతీయ పార్టీలు తనను ఆహ్వానించిన కూడా వెళ్లకుండా ఇదే బిఆర్ఎస్ పార్టీలోనే తన తుది శ్వాస వరకు ఉంటానని, భావిభారత ప్రధానిగా సీఎం కేసీఆర్ దేశానికి నిద దిశ నిర్దేశం చేయడంలో కీలకపాత్ర వహించబోతున్నారని స్థానిక బొమ్మెర క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొమ్మల రామ్మూర్తి అన్నారు.మధిర బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాబొమ్మెర రామ్మూర్తి ద్వారానే మధిర గడ్డపై బిఆర్ఎస్ జండా ఎగురుతుందని, మధిర నియోజకవర్గంలో టిఆర్ఎస్ ప్రాబల్యం ఏమీలేని సమయంలో కూడా మధిర గడ్డపై టిఆర్ఎస్ జండాను ఎగరవేసి కేసిఆర్ తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచిన తనకు దేవుడు లాంటి కేసీఆర్ ఎటువంటి అన్యాయం చేయరని, తనకు ఏ పదవి లేకపోయినా జాతీయ పార్టీ నుంచి పిలుపు వచ్చిన కూడా టిఆర్ఎస్ పార్టీలోనే ప్రాణం పోయేవరకు కొనసాగుతాను.మధిర నియోజకవర్గానికి అభివృద్ధికి సరిపోయాన్ని నిధులేవీ రాలేదు కారణం స్థానికంగా ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క వలనే రాష్ట్రం నుండి రావాల్సిన నిధులు పుష్కలంగా రాలేకపోయాయని,తెలంగాణలో మళ్లీ




బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుంది మధిర నియోజకవర్గం లో కూడా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తే మధిర నియోజకవర్గం అభివృద్ధి మరింతగా జరుగుతుంది ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలి. తన ఉద్యమాల నుండి ఇప్పటివరకు తమకు తమ పార్టీకి అండదండలుగా ఉన్నమధిర వర్కింగ్ జర్నలిస్టులందరకు ప్రభుత్వం ఇళ్లను మంజూరు కోసం రాష్ట్ర మంత్రులతో, ముఖ్యమంత్రులతో మాట్లాడి మంజూరు అయ్యేలాగా కృషి మధిర బొమ్మర క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశంలో బొమ్మెర రామ్మూర్తి అన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు,మర్లపాడు సహకార సంఘం వైస్ ఛైర్మన్ తాటి సురేష్,దోర్నాల దినకర్ బాబు,ఆత్కూరు మాజీ ఎంపీటీసీ మీనుగు వెంకటేశ్వర్లు,దంత వైద్యులు లక్ష్మీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు



**దమ్మపేట, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో బ్లూ సెల్లోసిస్ వ్యాధి నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అని మండల పశువైద్యాధికారి మన్నెం రమేష్ బాబు తెలియజేశారు మండలంలో ఈ కార్యక్రమం ఫిబ్రవరి ఒకటో తారీకు నుంచి నిర్వహించబడుతుంది అని ఈ కార్యక్రమం నాలుగు నెలల నుంచి 8 నెలల వరకు దూడల వరకు ఈ వ్యాక్సినేషన్ చేయబడును. అని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో 1600 టార్గెట్ నిర్దేశించుకొని ఇప్పటివరకు 910 వరకు చేయబడినది. మండలంలో మూడు బృందాలుగా ఏర్పడి ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆడదూడలు రాబోవుకాలంలో వాటి పునరుత్పత్తి సమయంలో ఇబ్బందులు జరగకుండా ఈ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున మండలంలోని అందరూ పాడి రైతులు ఈ యొక్క వ్యాధి నిరోధక టీకాలను వినియోగించుకోవాలని కోరడమైనది

### ఢిల్లీలో ఏప్రిల్ 5న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా

# పది లక్షల మంది కార్మిక కర్షక మహా ప్రదర్శన

- కార్మిక కర్షక జిల్లా సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు

**ఖమ్మం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో 10 లక్షల మందితో కార్మిక కర్షక మహాప్రదర్శన జరుగుతుందని ఖమ్మం జిల్లా నుంచి వేలాదిమంది రైతు కూలీలు హాజరుకావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు.ఖమ్మం మంచి కంటి హాల్లో తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్మిక కర్షక జిల్లా సదస్సులో పోతినేని సుదర్శన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షత వహించారు ఈ సదస్సులో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు కోతభారి గా ఉందన్నారు. –బడ్జెట్లో ఎరువులు సబ్సిడీ ఏభై వేల కోట్ల రూపాయల తగ్గించటం ,వ్యవసాయ పరిశోధనలకు నిధులు కేటాయించకపోవడం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మూసి వేయాలనే ఆలోచన తో కేంద్ర బడ్జెట్ లో కేవలం లక్ష రూపాయలు మాత్రమే కేటాయించారు అని అన్నారు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా పత్తి ధర క్వింటాళ్లకు 12 వేల నిర్ణయించి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అనుబంధ రంగాలకు నిధులు కేటాయింపు కోత పెట్టడం ద్వారా రైతులను కార్పొరేట్ కంపెనీల కోసం బలి చేసే విధానాన్ని అనుసరిస్తుంది అన్నారు. ఈ సీజన్లో అధిక వర్షాల వల్ల పత్తి దిగుబడి తగ్గి ధర లేక రైతులు ఆత్మహత్యలుకు పాల్పడుతూ ఉంటే ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాల్సిన బాధ్యత నుంచి విస్మరించిందని అన్నారు క్వింటాలకు 12 వేల రూపాయలు ధర నిర్ణయించి సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు వ్యవసాయ పరిశోధనలకు నిధులు లేకపోతే విదేశీ విత్తనాలు విదేశీ టెక్నాలజీ పై ఆధార పడాల్సిన పరిస్థితి వచ్చి అధిక ధరలకు కంపెనీలు విక్రయం చేసే పరిస్థితికి వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు గత సంవత్సరం బడ్జెట్ కంటే ఎరువులకు 50 వేల కోట్ల రూపాయలు కోత విధించడం వలన రసాయన ఎరువులు ధరలు రైతులకు అందుబాటులో ఉండవని ఎరువులు అందుబాటులో లేక ఉత్పత్తులు గణనీయంగా పడిపోయి వ్యవసాయం గిట్టుగా పాటు కాకపోతే కార్పొరేట్ వ్యవసాయాన్ని రైతులు వ్యవసాయ క్షేత్రాల్లోకి చొపించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు రాష్ట్రంలో వ్యవసాయ విధానం రైతులకు అనుకూలంగా ఉందని ప్రచారం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో పంటల భీమా పథకానికి నిధులు కేటాయించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు గత రెండు సంవత్సరాల నుంచి వరుస సీజన్లో మిర్చి రైతులు దారుణంగా దెబ్బతి న్నారని వైరస్లుతో దెబ్బతిన్న మిర్చి రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో వనరులు కార్పొరేట్ సంస్థల కు కారుచౌకగా కట్టబెట్టారు అని అదానీ సంపద పై వచ్చిన ఆరోపణలను విచారణ జరుపుటకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదని అన్నారు, కార్మిక హక్కుల పై కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తుంది అని అన్నారు ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోన్నం వెంకటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిఐటియు జిల్లా కార్య దర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రసంగించారు ఈ సదస్సులో వ్యవసా య కార్మిక సంఘం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, గద్దల రత్మం, సిఐటియు జిల్లా నాయకురాలు పిన్నింటి రమ్య పోన్నెగంటి సంగయ్య ,వాత్యవాయు జానికిరాములు తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులుచింతనిప్పు చలపతిరావు, దుగ్గి కృష్ణ,గోడవర్తి నాగేశ్వరరావు సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే (టీజెఫ్) సత్తుపల్లి డివిజన్ మహాసభ ప్రచార వాల్‌పోస్టర్ ఆవిష్కరణ




**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్ ):**

ఈనెల 20వ తేది(సోమవారం) జరుగనున్న టి యు డబ్ల్యూ జే (టీజెఫ్ ) సత్తుపల్లి డివిజన్ మహాసభ ప్రచార వాల్ పోస్టర్ ను శనివారం ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ , రాష్ట్ర కార్యదర్శి విష్ణు , ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ , ప్రధాన కార్యదర్శి చిర్రా రవి , జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు , దుగ్గిదేవర అజయ్ కుమార్, జిల్లా నాయకులు జమ్ముల రాజేష్ రెడ్డి, బొల్లిపోగు సురేష్, గుడిపల్లి నారాయణ, వబిలిశెట్టి రామారావు, నూనె శ్రీనివాసరావు, జె.వెంకటరమణ పాల్గొన్నారు.

# బొల్లి కొండ భిక్షం పార్థివ దేహానికి నివాళులర్పించిన వైఎస్ఆర్‌టీపీ మండల ప్రధాన కార్యదర్శి అన్నబత్తుల శివ



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :**

తిరుమళాయపాలెం మండల పరిధిలోని జూపెడ. గ్రామంలో. వైస్సార్ వీరాభిమాని బొల్లికొండ. బిక్షం. అనారోగ్యంతో శనివారం తన స్వగ్రామంలో మృతి చెందారు మృతి వార్త తెలిసిన. వెంటనే. వైస్సార్ తెలంగాణ పార్టీ. మండల. ప్రధాన కార్యదర్శి. అన్న బత్తుల కృష్ణ బోల్లి కొండ బిక్షం పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు బొల్లికొండ బిక్షం కుటుంబానికి. వైస్సార్ తెలంగాణ పార్టీ. ఎల్లప్పుడూ. అండగా ఉంటుందని. షర్మిలమ్మ. వ్యక్తి గత సహాయకులు. నంద్యాల. రవీందర్ రెడ్డి అన్నబత్తుల కృష్ణ. ఫోన్ తో మాట్లాడి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సోషల్ మీడియా. బాధ్యులు.నాగరాజురెడ్డి. జేసీ గోపి. శివ. బొల్లికొండ మధు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ గ్రామ శాఖ. కార్యకర్తలు నాయకులు. పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :**

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన ఘటన శనివారం మండలంలోని బోదులబండ గ్రామ మూలమలుపు వద్ద జరిగింది. వివరాల ప్రకారం మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన పిన్నబోయిన నాగేశ్వరరావు, ముజ్జుగూడెం గ్రామానికి చెందిన షేక్ యాకోబుమియా తమ బైక్ పై నేలకొండపల్లి వస్తుండగా బోదులబండ ఊరు బయట మూలమలుపు స్మశాన వాటిక వద్ద టూ వీలర్ అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో బైక్ ఉన్న ఇరువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 లో ఖమ్మం తరలించారు.



